విషయం ఒకటే ఐనా..
నచ్చనోడు చెప్తే రాద్ధాంతం..
నచ్చినోడు చెప్తే మాత్రం అదో వేదాంతం..
ఇదే..
నేటి లోకం తీరు..




నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 25 సంచిక : 48 గురువారం, నవంబర్ 13, 2025 , పేజీలు - 12 వెల : 2/-


## మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

● మంత్రి పదవి కోసం తానెప్పుడూ అడగలేదు ● పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ



హైదరాబాద్, నవంబర్ 12:సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి మిగతా2లో...




## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

రాయలసీమ స్నాతకోత్సవంలో గవర్నర్ జస్టిస్ నజీర్

కర్నూలు, నవంబర్ 12: విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో కూడా మార్పు రావాలని ఏపీ గవర్న్ అబ్దుల్ నజీర్ సూచించారు. ముఖ్యంగా సాంకేతికంగా, విజ్ఞానపరంగా జరుగుతున్న అభివృద్ధివైపు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లా రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. స్నాతకోత్సవంలో అధికంగా బాలికలే బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని, బాలురు మిగతా2లో...

## ఢిల్లీ పేలుడు బాధితులకు ప్రధాని మోదీ పరామర్శ



ఢిల్లీ, నవంబర్ 12: ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధాని నరేంద్రమోదీ పరామర్శించారు. రెండు రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని రాగానే ప్రధాని నేరుగా ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఒక్కొక్కరిని కలిసి మాట్లాడారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారుఆ తర్వాత ప్రధాని ఆస్పత్రి నుంచి నేరుగా ప్రధాన మంత్రి కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మరికాసేపట్లో పేలుడు ఘటనపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఉన్నతాధికారులతో మిగతా2లో...

## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినెట్

మృతులకు మంత్రివర్గం సంతాపం

ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని ప్రకటన



న్యూఢిల్లీ, నవంబర్ 12: దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు మిగతా2లో...

## నమో అంటే..నాయుడు, మోదీల కలయిక

వికసిత భారత్ విజన్ మేరకు నడుస్తున్నాం

అందుకే పెట్టుబడులు వస్తున్నాయి

ఢిల్లీలో మీడియాతో మంత్రి లోకేశ్




న్యూఢిల్లీ, నవంబర్ 12: నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు మిగతా2లో...

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం

కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం

ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు

జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు



నల్లగొండ,నవంబర్12: తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, మిగతా2లో...

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

యువత కొత్త ఆలోచనలతో రావాలి

మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు




## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్

రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు

రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష



హైదరాబాద్, నవంబర్ 12: వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగతా2లో...



## మేడారంలో మంత్రుల పర్యటన

పనులను పర్యవేక్షించిన మంత్రులు

భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు

ములుగు, నవంబర్ 12: మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మిగతా2లో...

## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు

అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష







## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా..

- లెంపలు వేసుకున్న కొండా సురేఖ

# బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్-ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసీన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసీన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు.

# బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

## ● సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి



**సంగారెడ్డి,నవంబర్12:** ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతు న్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమ లు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తు న్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

**హైదరాబాద్,నవంబర్ 12:** కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశా లపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు - నిర్మాణం - నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉద్ధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా..



**హైదరాబాద్, నవంబర్ 12:** ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు.ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

# ఆత్మాహుతి దాడిలో మరో కారు

## ● గుర్తించిన కారు కోసం గాలింపు

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్లు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

# స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

## యువత కొత్త ఆలోచనలతో రావాలి

## మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

**హైదరాబాద్, నవంబర్ 12:** యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వయం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

కూడా అత్యధిక సంఖ్యలో బంగారు పతకాలు సాధించి కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో దోహదమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచం సాంకేతికవైపు దూసుకుపోతున్న తరుణంలో వచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఢిల్లీ పేలుడు బాధితులకు ప్రధాని మోదీ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడి ఘటనపై సమగ్ర వివరాలను తెలుసుకోనున్నారు. పేలుడు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించనున్నారు. కాగా గత సోమవారం రాత్రి 7 గంటలకు ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఓ I20 కారులో భారీ పేలుడు సంభవించింది.ఈ పేలుడులో అక్కడికక్కడే 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 75 మంది వరకు గాయపడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో మొత్తం మృతుల సంఖ్య 12 కు చేరింది. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇప్పటికే పలువురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి అస్సాం పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

# ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటిం చింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నా రు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ.25, 060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను తీసుకొచ్చా రు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# నమో అంటే..నాయుడు, మోదీల కలయిక

(మొదటి పేజీ తరువాయి)

కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన పక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్టాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని లోకేశ్ తెలిపారు.

# మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపాంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది.

# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్‌ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు.

# కేబినేట్ సమావేశం 15కు వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 12:** బుధవారంజరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 15వ తేదీకి వాయిదా పడింది. శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. వాస్తవానికి తెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగాల్సి ఉండే. కానీ సమావేశాన్ని 12వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ ఇవాళ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఫలితం తేలిన మరుసటి రోజున కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

నిజాల నిప్పు తెప్ప
చర్చ
తెలుగు దిన పత్రిక
గురువారం,
నవంబర్ 13, 2025



## ధాన్యం కొనుగోళ్లపై రైతులు, మరియు మిల్లర్ల తో సమీక్ష

- సమీక్ష సమావేశం నిర్వహించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చర్చ,మల్యాల, కొడిమ్యాల మండల :**పరిధిలోని రైతులుతో పాటు రైస్ మిల్లర్లతో జేఎన్టీయులో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూరైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతులు చేసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 % లోపు వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని రైతులకు సూచించారు. రైతులు వరి కోతల తర్వాత ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పొలం నుండి నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావద్దని రైతులను కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరైతులు తేమశాతం వచ్చేవరకు ధాన్యం ఆరబెట్టాలని తెలిపారు. రైతులు ఆరిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే వెంటనే కాంటా వేసి సంబంధిత మిల్లులకు నిర్వాహకులు ధాన్యాన్ని తరలిస్తారని అన్నారు.రైతుల వివరాలు వెంటనే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అందించాలని తెలిపారు.కొనుగోలు కు సంబందించిన సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం దిగుమతులు చేసుకోవాలని ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, డిఎస్వో జితేందర్ రెడ్డి, డిసివో మనోజ్ కుమార్, డి ఏం జితేంద్ర ప్రసాద్ మరియు ఎమ్మార్వో లు, ఎంపిడివోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మీ, ఎస్సై రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బి టి పి ఎస్ ఉద్యోగుల ఔదార్యం

- తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :**బి టి పి ఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని తిర్లాపురం పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య. బిచ్చన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచటిస్తూ "బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక చొరవతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందనీ అట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం అట్టి కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ "చదువును ఇష్టంగా చదువుకోవాలని , కష్టంగా అనిపించుకోకూడదన్నారు. సెల్ఫోన్కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలనీ. మంచి చదువుతో తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనీ ఆయన ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో బదిలీ వర్కర్ అనే డిసిగ్నేషన్ లేకుండా జనరల్ అసిస్టెంట్ ట్రైనీ డిసిగ్నేషన్ కోసం కృషిచేస్తున్నాం

- గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ వెల్లడి



**చర్చ,సింగరేణి కొత్తగూడెం :**గుర్తింపు సంఘం ఒత్తిడివల్ల గడిచిన 2024 సంవత్సరంలో మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు 190/240 మాస్టర్స్ పూర్తి చేసిన బదిలీవర్కర్లకు ఏరియా వారీగా జనరల్ అసిస్టెంట్ గా క్రమబద్ధీకరణ చేస్తూ వివరాలు వివరాలు వెల్లడించిన యాజమాన్యం.

- రామగుండం-2: 299 మంది
- భూపాలపల్లి: 252 మంది
- శ్రీరాంపూర్: 236 మంది
- రామగుండం-3 అడ్రియాల: 167 మంది
- రామగుండం-1: 162 మంది
- మందమర్రి: 65 మంది
- కార్పోరేట్: 21 మంది
- కొత్తగూడెం: 21 మంది
- మణుగూరు: 18 మంది
- బెల్లంపల్లి: 11 మంది
- ఇల్లందు: 6 మంది

మొత్తం 1258 మంది బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరణ లెటర్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## జాగృతి అధ్యక్షురాలు కవితక్క చేపట్టిన జనం బాటతో కాంగ్రెస్ నేతల గుండెల్లో వణుకు పుడుతుంది

- జనం బాటలో కవితక్కకు ప్రజల నుండి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక పోతున్నారు
- నల్గొండలో కవితక్క ఫ్లెక్సీలు హోర్డింగ్స్ ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- గుంజపడుగు హరిప్రసాద్
- జాగృతి జిల్లా అధ్యక్షుడు

**చర్చ :- కరీంనగర్ :**జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజులుగా నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్



అన్నారునల్గొండ పట్టణంలో జాగృతి జనంబాటలో వస్తున్న కవితక్క స్వాగతం తెలపడానికి ఎర్పాటు చేసుకున్న హోర్డింగులు, ఫ్లెక్సీలను రాత్రికి రాత్రే తొలగించడం ప్రభుత్వం యొక్క దివాలా కోరుతనానికి నిదర్శనం అని వారు అన్నారు.

జాగృతి అధ్యక్షురాలు కవితక్క చేపట్టిన జనం బాటలో ప్రతి జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను ఎక్కడికక్కడ ఎండాగాడుతూ ప్రజలను కలుపుకుని వారి సూచనలు, సలహాలను తీసుకుంటూ జాగృతి బలోపేతానికి ముందుకు సాగుతుందని ప్రజలు నుండి కవితక్కకు వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేకే నల్గొండ జిల్లా మంత్రుల కనుసన్నాలలో నల్గొండ మున్సిపల్ అధికారాలు వాటిని తొలగించారని, ఫ్లెక్సీలను తొలగించినంతా మాత్రాన గత ఇరవై సంవత్సరాల నుండి కవితక్క ప్రజలు మనస్సులో ఎర్పాటు చేసుకున్న స్థానాన్ని ఎవరు చెరిపివెయ్యలేరని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## రోడ్డెక్కిన జాతీయ రహదారి బాధితులు స్థంభించిన ట్రాఫిక్

- దుమ్ము కొడుతున్న పట్టించుకోవడం లేదని ఆగ్రహం.
- దుమ్మురేపుతున్న కనిపించని అధికారులు, గుత్తేదారు.
- ట్యాంకర్లు ఉండి కూడా వాటరింగ్ చెయ్యడంలేదు.
- శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయి అని ఆందోళన.
- భారీగా స్థంభించిన ట్రాఫిక్.




**చర్చ :- అశ్వారావుపేట :**జాతీయ రహదారిపై జీవనం కాని వ్యాపారం కాని అత్యంత దుర్భారంగా ఉందని ఇళ్లు అన్ని దుబ్బ కొట్టుకుపోతున్నాయని పోలవరం ప్రాజెక్ట్ అయిన పూర్తి అవుతుందేమో కాని ఈ రహదారి మాత్రం పూర్తి అవుతుందో లేదో అని ఎద్దేవా చేస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న నివాసితులు, వ్యాపార వర్గాల వారు జాతీయ రహదారి పై బైఠాయించి ఆందోళనకు దిగారు వివరాల్లోకి వెళితేఅభివృద్ధి పనుల్లో భాగంగా అశ్వారావుపేట పట్టణ సుందరీకరణ పనులు స్థానిక రింగ్ సెంటర్ నుండి పేరాయి గూడెం వరకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మిస్తున్న రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు సంవత్సరాల నుండి నత్తనడకన సాగుతున్నాయి. జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యాపార వర్గాల వారి దుస్థితి మరింత దయనీయంగా మారింది. దుకాణాల ముందు రోడ్డు తడపాలి అంటే ఎవ్వరికి చెప్పిన పట్టించుకునే వారు లేక ఏమి చెయ్యాలో అర్థం కాక నానా అవస్థలు పడుతున్నారు.

గుత్తేదారు అనుచరులకు, అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేదు ఏమి చెయ్యాలో తెలియక ఏదైనా వాహనం ఆ దారిన వెళ్తే వచ్చే దుమ్ముకు వ్యాపార సముదాయాలు అన్ని కూడా దుబ్బకొట్టుకుపోతున్నాయని ఆందోళన చేపట్టారు.రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు శుభ్రపరచుకుంటూనే ఉండాల్సి వస్తుందని దుకాణదారులు చేప్తున్నారు. రహదారి తవ్వేసి బీటీ నిర్మించకుండా వదిలెయ్యడంతో దుమ్ము, దూళితో ప్రజలు వాహనాదారులు చుట్టుపక్కల నివసిస్తున్నవారు ఇబ్బందులకు గురి అవుతున్నారని గుత్తేదారు అనుచరులకు ఎన్ని సార్లు చెప్పిన ప్రయోజనం లేకపోవడంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు. మేము పడుతున్న ఇబ్బందులు అధికారులు ఎవ్వరు కూడా పట్టించుకోవడం లేదని ట్రాక్టర్ ట్యాంకర్ లు, లారీ ట్యాంకర్లు ఉన్నప్పటికి రోడ్డును ఎందుకు తడపరు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని సార్లు పత్రికలలో ప్రచురించినప్పటికి అధికారులు ఎవ్వరు స్పందించకపోవడంపై సర్వత్రా విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇప్పటికైనా స్థానిక అధికారులు కలుగజేసుకుని వ్యాపారస్థులు, వాహనదారులు, గృహ సముదాయాల వారు పడుతున్న ఇబ్బందుల నుండి రక్షించాలని కోరుతున్నారు.

## ధర్మ పోరాట దీక్షలను విజయవంతం చేయండి సమస్త బీసీ శ్రీను లకు మరియు సహచర సామాజిక కులాలకు బీసీ జేఏసీ పిలుపు

**సిద్దిపేట జిల్లా చర్చ:- హుస్నాబాద్ :** బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణంలో బీసీ జేఏసీ సమావేశం ఈ సమావేశంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ స్థానిక సంస్థలలో విద్య ఉద్యోగాలలో కల్పించాలని జరిగిన తెలంగాణ బందుకు సహకరించిన అన్ని పార్టీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపింది రేపు జరగబోయే ధర్మ పోరాట దీక్షను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన రాజరాజేశ్వర ఫంక్షన్ లో ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% శాతం రిజర్వేషన్లు అన్ని రంగాల్లో అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనలు 13వ తేదీన గురువారం రోజున రాష్ట్రవ్యాప్తంగా



బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బీసీ జేఏసీ నిర్ణయించడం జరిగింది పట్టణంలో గురువారం రోజు ఉదయం 9 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో జరిగే బీసీల ధర్మ పోరాట దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీలకు అతీతంగా జరిగే ఈ దీక్షలో పాల్గొనాలని బీసీ జేఏసీ నేతలకు బీసీ సంఘాలకు కుల సంఘాలకు విద్యార్థి సంఘాలకు మహిళా ఉద్యోగ సంఘాలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బీసీ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ సింగిల్విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్ జేఏసీ ప్రతినిధులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ మార్క అనిల్ గౌడ్ మెతుకు కొమురయ్య కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ కోడం ప్రభాకర్ పెరమండ్ల నర్సాగౌడ్ మేదర బోయిన శ్రీనివాస్ మైదం శెట్టి వీరన్న వల్లపు రాజు గట్టు రాములు అల్వోజ్ రవీందర్ బైరి శ్రీనివాస్ కేశవేణి రమేష్ పున్న సారయ్య తదితరులు పాల్గొన్నారు

## దళారుల చేతుల్లో మోసపోవద్దు పత్తి రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

**చర్చ :- కరీంనగర్ :**దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం బెజ్జంకి మండలం ముత్తన్నపేట గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పత్తి రైతులు దళారుల బారినపడకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట ఉత్పత్తులు విక్రయించాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం వర్షాల కారణంగా పత్తి దిగుబడి తగ్గిందని, ఈ క్రమంలో ప్రైవేటు వ్యాపారులు,దళారులకు పత్తి విక్రయించకూడదన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం కన్నా ఈ ఏడాది పత్తికి మద్దతు ధర పెంచినందుకు ఈ అవకాశాన్ని పత్తి రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అయితే నాణ్యమైన పత్తికే ధర పలుకుతుందనే విషయాన్ని రైతులు గమనిం చాలన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసిందని,పత్తి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన రాకుండా ఉండేందుకు స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు.సాంకేతిక విధానంలో వివరాలు నమోదు చేసుకోవాలని, ఈ వివరాలను ప్రత్యేక యాప్ లోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేయించాలన్నారు. ఆ తర్వాతనే యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. పత్తి సేకరణ, చెల్లింపులన్నీ డిజిటల్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించడానికి ఈ యాప్ ఉపకరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్టు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ కుమార్, బోనాల రాజేశం, పులి





సంతోష్, బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, పర్ష సంతోష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు. పెళ్లి రిసెప్షన్ కు ఎమ్మెల్యే హాజరుగన్నేరువరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి పెళ్లి రిసెప్షన్ కు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అక్టోబర్ 31న తిరుమల సన్నిధిలో ఉపేందర్ రెడ్డి వివాహం జరుగగా, బుధవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్స్ లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఈ రిసెప్షన్ కు హాజరైన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి(మానకొండూర్),గోపగోని బస్వయ్య గౌడ్ (శంకరపట్నం), బండారి రమేశ్ (తిమ్మాపూర్),ముక్కిస రత్నాకర్ రెడ్డి (బెజ్జంకి), కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(చిగురుమామిడి),పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, తన్నీరు శరత్ రావు, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, సిరిగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకి లక్ష్మారెడ్డి,బొడిగె కొండయ్య గౌడ్,ఎస్.కొండల్ రావు,చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి,మామిడి అనిల్ కుమార్, ఆశిక్ పాషా, మాతంగి అనిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు సునీల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ విజయపరంపర కొనసాగుతోంది

- ఇక్కడ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు అక్కడ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో విజయం
- రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతది
- సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం
- సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు మరియు నగర సుందరీకరణ పనులు చేపడుతున్నాం
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**చర్చ :- కరీంనగర్ :** ముందే తెలిపినట్టు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బ్యాంక్ సభ్యులు కాంగ్రెస్ నాయకులను గెలిపించారని చైర్మన్ ఎన్నికతో అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చిందని అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ దే అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో కూడా భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుస్తుందని రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇక్కడి నుండి వెళ్లి జూబ్లీ హిల్స్ ఎన్నికలలో పనిచేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామాలతో పాటు నగర ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతృప్తితో ఉన్నారని రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ ల మరియు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ల సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులం,కార్యకర్తలం మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.సుడా నిధులతో పలు అభివృద్ధి మరియు సుందరీకరణ పనులు చేపట్టామని రాజీవ్ చౌక్ సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు కూడలి సుందరీకరణ చేస్తున్నామని,ప్రధాన రహదార్లలోని డ్రైనేజీలపై వర్టికల్ గార్డెన్లు ఏర్పాటు చేస్తామని అల్గునూర్ బ్రిడ్జి పై గార్డెన్ ఏర్పాటు చేస్తామని వీటితో పాటుగా అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ పరంపర కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,ఎండి చాంద్,అస్థపురం రమేష్,అనిల్ కుమార్, మిరా జ్,బషీర్,భారీ,ఆంజనేయులు,అష్రఫ్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయ దర్శనం నిలిపివేత

### భక్తుల్లో ఆగ్రహం






**చర్చ,వేములవాడ:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ అదికారులు భక్తుల దర్శనాలు అకస్మాత్తుగా నిలిపివేశారు.

అర్ధరాత్రి సమయంలోనే ఆలయప్రధాన ద్వారం మూసివేసిన అదికారాలు భక్తుల దర్శనాన్ని నిలిపివేశారు. దీంతో దూర ప్రాంతాల నుండి ఉదయం దర్శనాల కోసం వచ్చిన భక్తులు అయోమయానికి గురయ్యారు.ముందస్తు ఎటువంటి సమాచారం లేకుండానే దర్శనాలు నిలిపివేయడం పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."రాత్రికి రాత్రే ఆలయాన్ని మూసేయడం సరైంది కాదు, కనీసం ముందుగానే ప్రకటించాలి" అంటూ భక్తులు మండిపడుతున్నారు. ఆలయ ప్రధాన ద్వారం ఎదురుగా స్వామి వారి ప్రచార రథం ద్వారా నేటి నుండి ఎల్ఈడి స్క్రీన్ ద్వారా దర్శనాలు ఉంటాయి అని సమాచారం వినిపిస్తుంది ,భీమేశ్వరాలయం లో దర్శనాలు చేసుకొని మొక్కులు చెల్లించు కొనే విధంగా ఇప్పటికే ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినప్పటికీ కాగా అధికారుల ఈ ఆకస్మిక నిర్ణయానికి కారణాలు ఏంటనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పూర్తిస్థాయిలో అభివృద్ధి అయ్యేవరకు నిలిపివేతన లేదా తాత్కాలిక దర్శన నిలిపివేతన అనే అంశాలపై అధికారుల స్పష్టత ప్రకటన ఇంకా రాలేదు అయితే ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ పెరగకుండా నియంత్రణ చర్యలేనా? లేక ఇతర కారణాల వలననా అనే దానిపై అధికారులు స్పందించాల్సి ఉంది. ఆలయం దర్శనాలు నిలిపివేయడంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆలయ మెట్ల వద్ద కొబ్బరికాయలు కొట్టి దీపాలు వెలిగించి వెళ్తున్నారు

## డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి

- యువత గంజాయికి దూరం ఉండాలి
- జీవితంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలి
- గంజాయి స్మగ్లర్లు ఉంటే మాకు తెలియజేయండి
- గంజాయి మత్తులో ఎంజాయ్ చేయకండి
- వేదికపై ప్రసంగిస్తున్న భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలం పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణ సీఐ నాగరాజు సారధ్యంలో డ్రగ్స్ పై చైతన్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన పోలీసు బృందాల కళా ప్రదర్శనలో మాట్లాడుతూ, భద్రాచలం పట్టణంలో ఎటువంటి గంజాయి రవాణా జరిగిన పోలీసు వారికి తెలియజేయాలని ఆయన కోరారు. యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని బ్రతుకుని నరకం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలని విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్ఛిన్నం చేసుకున్నారు మనకు కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని అంతేకాకుండా ఈ కళావేదిక్కు సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నానని ఆయన వివరించారు. ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారుల చైతన్య కళా ప్రదర్శనలో పట్టణ పోలీస్ అధికారులు వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరక్రోట బాంబు పేలుళ్లకు నిఘా వైఫల్యమే కారణం

- పేలుళ్లకు డబుల్ ఇంజన్ సర్కార్ బాధ్యత వహించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** ని ఎ.ˇ గా సంస్థల వైఫల్యం కారణంగానే ఎరక్రోట వద్ద బాంబు పేలుళ్లు జరిగాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎరక్రోట సమీపంలో బాంబుపేలుడు దిగ్భ్రాంతికరమని అన్నారు. పదమూడు మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి అమానుష కాండను దేశమంతా ముక్తకంఠంతో ఖండించిందన్నారు. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. తాను ముందస్తు హెచ్చరికలు చేసినా, కేంద్రంలోని హోం మంత్రిత్వశాఖ రోడ్డు మార్గంలో పంపించడం వల్లే జవాన్లు ప్రాణాలు కోల్పోయారని అప్పటి జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారనీ గుర్తు చేశారు. కేంద్ర బీజేపీ కాలం చెల్లిన భావజాలాన్ని మెదళ్లలో నింపి, అధికారానికి నిచ్చెనమెట్లుగా విద్వేషాన్ని వాడుకుని, కార్పొరేట్లకు వనరులను కట్టబెట్టే నయా ఉదారవాద విధానాలు ఉగ్రవాదానికి అండదం దలందించేవేనని విమర్శించారు. దేశ భద్రత, బాధ్యత కేంద్ర హోం మంత్రిత్వ శాఖదేనని అన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉందని, అయినా దేశ రాజధానిలో జరిగిన ఉగ్రదాడిని అడ్డుకో వడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. బాంబు పేలుళ్లకు కారణమైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఆదివాసీల పై అటవీ అధికారుల దాడి హేయమైన చర్య

- బీజేపీ మండల అధ్యక్షులు నూప రమేష్



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** భారతీయ జనతా పార్టీ చర్ల మండల ప్రధాన కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం ఆధ్వర్యం న జరిగిన ఈ సమావేశం లో మండల అధ్యక్షులు నూప రమేష్ అధ్యక్షత వహించి పార్టీ శ్రేణుల ను ఉద్దేశించి మాట్లాడుతూ బీజేపీ పార్టీ కేంద్రంలో ప్రజలకు ఉపయోగమైన పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ పథకాల పై ప్రజలకు మరింత అవగాహన కల్పించి ఎక్కువ మంది ఉపయోగించుకునే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అయన అన్నారు. పార్టీ నకు సీనియర్, జూనియర్ అనే తారతమ్యం లేకుండా ప్రతీ కార్యకర్త పార్టీ శ్రేయస్సు కోసం పని చేయాలన్నారు. స్థానిక సమస్యల సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేయడానికి కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని హిత బోధ చేశారు.అదేవిధంగా మండలం లో 7.11.2025.న తిమ్మిరి గూడెం గ్రామం లో ఆదివాసీల పై ఫారెస్ట్ అధికారుల దాడి ని ఆయన ఖండించారు. దశాబ్దల నుండి ఆదివాసీలు సేద్యం చేస్తున్నా భూములలో కంధకాలు తవ్వడాన్ని అయన తప్పు పట్టారు. అటవీ హక్కుల చట్టం 2006.ప్రకారం ప్రతి ఆదివాసీ కుటుంబం పది ఎకరాలు వరకు పోడు భూమి సాగుచేసు కోవటానికి అర్హులు అని అయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించి సాగులో ఉన్న పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యదర్శిలు ముత్తారం శ్రీనివాస్ చారి కుప్ప మాధవరావు బంధ మధు మండల ట్రెజరర్ మడి శంకర్. పి. వినయ్. మండల ఎంపీటీసీ ఇంచార్జ్ సిరియం ధర్మరాజు వెంబడి హరినాథ్ పూనే%శీ% సుబ్బారావు చుక్క శివ ఎర్రం నాని ఉదయం పోడియం. జోగారావు తదితరులు పాల్గొన్నారు

## జీఎం (పీఅండ్‌పీ)ని సన్మానించిన బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



**చర్చ, సింగరేణి:** సింగరేణి నూతన జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)గా పదవీ బాధ్యతలు చేపట్టిన గాజర్ల దేవేందర్‌ను సింగరేణి కాలరీస్ బీసీ అం%వ% ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు అమిరిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అసో సియేషన్ నాయకులు బుధవారం జీఎంను ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పురోబి వద్ధికి తమ అసోసియేషన్ తరపున అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని జీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్. రమేష్, ఉపాధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్ వేముల మురళి, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వర్లు, కార్పొరేట్ అడ్వైజర్ యాదగిరి, సభ్యులు వెంకటేశ్వర్లు, పాల నాగరాజు, విజయ్ చందర్, రవికుమార్, సి.హెచ్.శ్రీనివాస్, పాల శ్రీనివాస్, మహేంద్రన్యాద్, ఇతర సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమం నూ జయప్రదం చెయ్యండి

- బహుజన ఉద్యమాన్నీ బలపరచండి.
- బహుజన్ సమాజ్ పార్టీతోనే బహుజన రాజ్యం సాధ్యం.
- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ కుమార్





**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమం నూ త్వరితగతిన పూర్తి చెయ్యాలని అయన మండల నాయకులకు తెలియజేశారు. వేలాది సంవత్సరాలుగా బహుజన సమాజం కనీసం మానవ హక్కులు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెల్లదీస్తున్న ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిబా పూలే, నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వరకు మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగాన్ని సాధించుకో గలిగామని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మరియు మత మైనారిటీలు భారత రాజ్యాంగం వల్ల మాత్రమే లబ్ధి పొందుతున్నారని నేడు అది ప్రమాదంలో పడిందని అన్నారు.మనం వెంటనే మేల్కొని మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకొన్నట్లయితే ఆ రాజ్యాంగం ద్వారా సాధించుకున్న ప్రజాస్వామ్య హక్కుల్ని కోల్పోయి మన సమాజం తిరిగి కట్టు బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. మన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మరియు సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి బహుజన సమాజ్ పార్టీ ఒక్కటే ఒంటరి పోరాటం చేస్తూ వస్తుందని అన్నారు. నేడు బహుజనులు అందరూ బిఎస్పీకి సహకరిస్తూ ఈ మహా ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా చారిత్రక అనివార్యత నెలకొని ఉన్నదని తెలిపారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి మాజీ ముఖ్యమంత్రి (యూపీ )ఇచ్చిన (సర్వజన హితాయ సర్వజన సుఖాయ) అనే నినాదంతో ముందుకు సాగుతున్న బహుజన సమాజ్ పార్టీ ఉద్యమంలో మనమందరం భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా మాన్యవర్ కాన్సిరాం చే ప్రారంభించబడిన జన కల్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ఎవత్ ప్రజానీకం భాగస్వాములై ఆర్థిక సహాయాన్నీ అందించి బహుజన ఉద్యమాన్ని మరింత బలపర్చాలని కోరనైనది. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు పార్టీ చర్ల మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్,ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, కోశాధికారి భాష, కార్యదర్శి పంబి కుమారి, సోషల్ మీడియా ఇంచార్జి చెన్నం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ








**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఖమ్మం కేంద్రంగా డిసెంబర్ 26న సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ జరగనుందని, సభను విజయవంతం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి భాగం హేమంత్ కుమార్ పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధిలోని విగలాంగుల కాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణ కార్యదర్శుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భాగం హేమంత్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి ముందే కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి, దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని, భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తˇరలిరానున్నారని, కవులు మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్పంచుకుంటున్నారని చెప్పారు. ఈ జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లును కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలాది మందితో నిర్వహించనున ఎర్రకవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు జు సారయ్య, సర్ రెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య దాసురు, కమటం వెంకటేశ్వర్లు దేవరకొండ శంకర్ బంధం నాగయ్య మువ్వ వెంకటేశ్వర్లు తాతాజీ, మండల, పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# నంద తండా పంచాయతీ వెంచర్లలో ల్యాండ్ డాక్యుమెంట్స్ వివాదం

- చట్టపరమైన దర్యాప్తు ప్రారంభం
- కబ్జాదారుల వెనుక బడాబాబుల హస్తం ఉందనే అనుమానాలు
- జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు తుంపురు శివ డిమాండ్



**చర్చ, కొత్తగూడెం :** నంద తండా పంచాయతీ పరిధిలోని క్రి కోటేశ్వరరావు వెంచర్‌లో ఒకే సర్వే నంబరుకు సంబంధించిన రెండు వేర్వేరు ల్యాండ్ డాక్యుమెంట్లు వెలుగులోకి రావడంతో చట్టపరమైన వివాదం ఉత్పన్నమైంది. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే పంచాయతీ అధికారులు, రెవెన్యూ సిబ్బందిని సమాచారం అందించి, దర్యాప్తు ప్రారంభించారు.పంచాయతీ కార్యదర్శి మరియు రెవెన్యూ సిబ్బంది ఇద్దరు ప్లాట్ ఓనర్ల వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించగా, ఒకే సర్వే నంబరుకు సంబంధించి సమాన పత్రాలు ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో అధికారులు పాత రికార్డులు, ఆఫీస్ డేటా ఆధారంగా నిజమైన యజమాని ఎవరన్నది నిర్ధారించేందుకు విచారణను మరింత వేగవంతం చేశారు.అధికారుల ప్రకారం ఎవరికి ఆ భూమిపై చట్టబద్ధ హక్కు ఉందో పాత రికార్డులు, ఆఫీస్ డేటా ఆధారంగా నిర్ధారిస్తాం. నిజమైన యజమాని ఎవరో తేలిన తర్వాత మిగతా పత్రాలు రద్దు చేయబడతాయి అని పేర్కొన్నారు.అలాగే సేమ్ డాక్యుమెంట్స్‌తో భూమిని ఆక్రమించే ప్రయత్నం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.స్థానిక ప్రజలు అధికారుల వేగవంతమైన చర్యలను ప్రశంసిస్తూ, ఇలాంటి ల్యాండ్ వివాదాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అయితే, గ్రామస్థులలో మరో చర్చనీయాంశం .ఈ కబ్జాల వెనుక బడా బాబుల హస్తం ఉన్నదనే అనుమానం. రాత్రికి రాత్రి డాక్యుమెంట్లు ఎలా తయారవుతున్నాయి, ఎవరు సాక్షులుగా వ్యవహరిస్తున్నారు, ఎక్కడ ప్రింట్ అవుతున్నాయి అనే అంశాలపై లోతైన దర్యాప్తు జరగాలన్న డిమాండ్ పెరుగుతోంది

చట్టపరంగా చూస్తే, ఒకే భూమిపై ద్వంద్వ పత్రాలు ఉంచడం ఫోర్జరీ కింద నేరం అవుతుంది. సంబంధిత అధికారులు ఈ అంశంపై పంచాయతీ కార్యాలయం, రెవెన్యూ రికార్డులను సమీక్షిస్తూ, అవసరమైతే క్రిమినల్ కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.ప్రజల అభిప్రాయం ప్రకారం, ఈ దర్యాప్తు ద్వారా భూకబ్జా ముఠాలు వెలుగులోకి వస్తే, భవిష్యత్తులో ఈ తరహా అక్రమాలు నిలువరించవచ్చని ఆశాభావం పెద్దమవుతుందని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు తుంపురు శివ డిమాండ్ చేశారు

# గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు సదరం యూ.డి.ఐ.డి క్యాంపు నిర్వాహణ

- అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి రవిందర్..

**చర్చ,పెద్దపల్లి ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లా కు సంబందించి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం,యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ హాస్పిటల్ నందు నిర్వహించనున్నట్లు అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/ యూ.డి.ఐ.డి. క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జరుగుతుందని,పెద్దపల్లి జిల్లాకు సంబందించి వివిద క్యాటగిరిలలో ఈ నెల 12 , 24 తేదీల్లో శారీరక వికలాంగులకు, 17 వ తేదిన మానసిక వికలాంగులకు, 28 న చెవిటి వారికి, 29 న కళ్ళు మరియు దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో సదరం సర్టిఫికేట్ కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు మీ సేవా కేంద్రాలలో సదరం/ యూ.డి.ఐ.డి. నమోదు చేసుకోవాలని తెలిపారు.కొత్తగా,రెన్యూవల్ కోసం నమోదు చేసుకున్న వారికి క్యాంపు తేదిలు ఫోను ద్వారా సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు. వారికి కేటాయించిన తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకు పూర్తి ధృవీకరణ పత్రాల సమాచారంతో క్యాంపునకు హాజరు కావలని తెలిపారు.ధృవీకరణ సర్టిఫికెట్ (యూ.డి.ఐ.డి.) కార్డు దరఖాస్తు దారుల ఇంటి అడ్రస్కు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు

**దళారులను నమ్మవద్దు...**

ఎవరైన సదరమ్,యూడిఐడి సర్టిఫికెట్ల కొరకు ఎలాంటి మధ్యవర్తులు ,దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయం,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి రూమ్: నెంబర్. 201 ఫిర్యాదు చేయాలని అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# నస్పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్









**చర్చ,రామగుండం కమీషనరేట్:** ప్రజలు అందించే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి భరోసా కల్పించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును , సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి ప్రజల జీవన విధానం గురించి, ఇక్కడ పరిస్థితిల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను, కాలనీ లను సందర్శించి ప్రజలతో మమేకమై నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లకు గుర్తింపు ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 15 వ తేదీన జరిగే లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులు రాజి పడేవిధంగా ఇరువర్గాల వారితో మాట్లాడి రాజీ మార్గం రాజ మార్గం అని సూచించాలని తెలిపారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ , ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ ఉపేందర్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ తిరుపతి జిల్లా అధ్యక్షులు వై.వి. రమణయ్య

- సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు
- బంధువులు నాయకులు



**నాయుడుపేట చర్చ ప్రతినిధి :** తిరుపతి జిల్లా మరియు ఆ పరిసరాలలో భారీ బహిరంగ సమావేశాలు మరియు సభలు ఏర్పాటు చేసి ముదిరాజులలో చైతన్యాన్ని నింపి వారి పురోగతికి ఒక ఉపాధ్యాయుడిగా తగు సూచనలు సలహాలతో ముందుకు నడిపిస్తున్న శ్రీ రమణయ్య గారికి సన్మానం చేసుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు శ్రీ కొర్నా నారాయణ ముదిరాజ్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ముదిరాజు నాయకులు మహాసభ రాష్ట్ర కమిటి గౌరవ అధ్యక్షులు మొగరాల సురేష్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముదిరాజులను గుర్తించి వివిధ శాఖలలో కానీ కార్పొరేషన్ లో గాని..డైరెక్టర్లుగా దేవాలయాల్లో చైర్మన్, డైరెక్టర్ పోస్టులు ఎక్కువగా కేటాయించి తద్వారా ముదిరాజు సామాజిక వర్గాన్ని గౌరవించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రమణయ్య గారి.. సేవలు ముదిరాజ్ మహాసభకి ఎంతో అవసరమని,వారు మరిన్ని ఉన్నత పదవులు పొంది మన సామాజిక వర్గానికి మరింత సేవ చేయాలని..మహాసభ ఉపాధ్యక్షులు గురుస్వామి ముదిరాజ్ గారు..వారి ప్రసంగంలో పేర్కొన్నారు.ఉలవకాయల ప్రసాద్ ముదిరాజు గారు, డాక్టర్ రామసుబ్బయ్య ముదిరాజ్ గారు , రమేష్ ముదిరాజు గారు,రత్నం ముదిరాజు గారు, గోపాల్ ముదిరాజు గారు,కనకట్ల మోహన్ ముదిరాజ్ గారు,మహాసభ మహిళా వైస్ ప్రెసిడెంట్ లావణ్య ముదిరాజ్ గారు,గురుమూర్తి ముదిరాజ్ గారు మరియు..ముదిరాజు నాయకులు, ముదిరాజ్ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమావేశాన్ని, ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగి

# నీట్ 20 25 లో మెరుగైన ర్యాంకు సాధించిన మహాలక్ష్మి



**సిద్దిపేట జిల్లా చర్చ:-** హుస్నాబాద్ పట్టణానికి చెందిన కేడిక ఉమా సురేందర్ రెడ్డిల కూతురు మహాలక్ష్మి నీట్ 20 25 లో మెరుగైన ర్యాంక్ సాధించి అసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎం బి బి ఎస్ సీటు సాధించడం పట్ల హుస్నాబాద్ ధర్మవీర్ యోగా శిక్షణ శిబిరం ఆధ్వర్యంలో మహాలక్ష్మిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా యోగ శిక్షకురాలు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత రెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మి పట్టుదలతో క్రమశిక్షణతో చదివి నీట్ లో ఎంబిబిఎస్ లో సీటు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు హుస్నాబాద్ లోని సివి రామన్ స్కూల్లో పదవ తరగతి వరకు ఇంటర్మీడియట్ కరీంనగర్ ఆల్ఫోర్స్ లో చదివి అనంతరం లాంగ్ టర్మ్ నీట్ లో శిక్షణ తీసుకొని ర్యాంక్ సాధించారని మహాలక్ష్మి తల్లిదండ్రులు కేడిక ఉమా సురేందర్ రెడ్డిలు తెలిపారు ధర్మవీర్ యోగా శిక్షణ మహిళా సభ్యులు మహాలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- పర్యావరణ పరిరక్షణ క్షేత్ర సంయోజకులు జయదేవ్








**చర్చ, కొత్తగూడెం:** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కర్ణాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల క్షేత్ర సంయోజకులు, పర్యావరణ సంరక్షకులు జయదేవ్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్‌లోగల వివేకానంద యువ కేంద్రం నందు పర్యావరణ సంరక్షణపై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జయదేవ్ మాట్లాడుతూ దేశ పౌరులందరూ ప్రత్యేక రోజులలో మొక్కలను నాటాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని, పర్యావరణాన్ని అందించినవారము అవుతామన్నారు. ఇప్పటికే ఢిల్లీలో కాలుష్యం కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, మన్‌కీబాత్, సింగరేణియన్ మొక్కల రాజశేఖర్ ఆధ్వ ర్యంలో ప్రకృతి హరిత దీక్షకురాలు, 6వ తరగతి విద్యార్థిని నైనిక రజువా... జయ దేవ్‌కు మొక్కను అందించగా, ఆయన నైనికను అభినందిస్తూ, విద్యార్థులంతా నైనికను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం వివేకానంద యూత్ ప్రాంగణంలో గన్నేరు మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ, తెలంగాణ ప్రాంత పర్యా వరణ సంరక్షకులు విఠల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సద్భా వన సంయోజకులు పిల్లి రాజేశ్వరరావు, విభాగ్ పర్యావరణ సంయోజకులు పసుమర్తి వెంకటేశ్వర్లు, అమిరిశెట్టి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఓఎంగా పదోన్నతి పొందిన కళ్యాణ్‌రామ్‌కు సన్మానం



**చర్చ, సింగరేణి:** మణుగూరు ఏరియా అడిషనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ, కొత్తగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు ఎస్ఓఎంగా పదోన్నతిపై బదిలీ అయిన గునిగంటి కళ్యాణ్ రామ్‌ను పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బుధవారం సత్తుపల్లిలో ఎస్ఓఎం కళ్యాణ్‌రామ్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి, పుష్పగుచ్ఛం అందచేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంపురు శివ, రిటైర్డ్ హెచ్ఓఎం గడ్డం రాగన్‌బాబు, రిటైర్డ్ ఫోర్‌మెన్ సల్లం శంకర్, కాంట్రాక్టర్ గడ్డం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## చర్చ కథనానికి స్పందన సూచిక బోర్డు ఏర్పాటు



**చర్చ:- అశ్వారావుపేట :** కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ, డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ పనులు రెండు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. డ్రైనేజీ నిర్మాణం లో భాగంగా ఒక కల్వర్ట్ వద్ద ప్రమాదకర స్థాయిలో ఉన్న పరిస్థితి పై చర్చ లో వచ్చిన కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం కల్వర్ట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలకు చెక్ పెట్టారు. దీనితో ప్రయాణికులకు ఆ ప్రాంతంలో రాత్రి పూట కూడా ప్రయాణానికి వీలుగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. అలాగే రహదారిపై నిత్యం వాటరింగ్ చేస్తూ దుమ్ము లేవకుండా చర్యలు తీసుకొవలని త్వరితగతిన రహదారి విస్తరణ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరుకుంటున్నారు.

## పదోన్నతిపై బదిలీ అవుతున్న దేవదాసుకు సన్మానం



**చర్చ, సత్తుపల్లి:** స్థానిక జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గని సంక్షేమ అధికారిగా విధులు నిర్వర్తించి కొత్తగూడెం సింగరేణి సూపర్ మార్కెట్‌కు మేనేజర్‌గా పదోన్నతిపై వెళ్తున్న దేవదాస్‌ను సింగరేణి, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి జేవిఆర్ ఓసి లో అన్ని విభాగాల ఉద్యోగస్తులను సంఘటితం చేసి, సంక్షేమ అధికారిగా ప్రతి ఒక్కరి సమస్యపై స్పందించిన ఏకైక అధికారి దేవదాసు అని కొనియాడారు. ఆయన తోటి ఉద్యోగస్తులతో ప్రవర్తించిన తీరు, మంచితనమే ఉన్నత పదవిని తెచ్చి పెట్టిందని అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు పొందాలని సెక్యూరిటీ సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పిసి జూనియర్ ఇన్‌స్పెక్టర్, జమేదార్‌లు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న నిత్యాన్నదానానికి భూరి విరాళం



**చర్చ, అశ్వారావుపేట:** ఏడు శని వారాల వెంకన్న దేవుడిగా వాడపల్లి ఏడు కొండలవాడు ప్రసిద్ధి. కోనసీమ తిరుపతిగా ఖ్యాతి పొందిన ఈ ఆలయం తిరుపతి తర్వాత వెంకటేశ్వర స్వామి క్షేత్రాల్లో ముఖ్యమైన ఆలయంగా భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో జరిగే నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మందలపల్లి గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజును పురస్కరించుకుని అనురాధ, కుటుంబ సభ్యులు కలిసి రూ.1,00,116లను శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కొరకు విరాళంగా ఇచ్చారు. ఈనెల 21న సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆలయ ఈఓ నల్లం సూర్య చక్రధరరావును కలిసి వితరణను అందచేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

# మిషన్ భగీరథ పైపు లీక్

- పట్టించుకోని అధికారులు





**చర్చ, సత్తుపల్లి :** పట్టణ పరిధిలోని గుడిపాడు శివాలయం దగ్గర మిషన్ భగీరథ పైపు లీకై గత కొన్ని రోజులుగా నీళ్లు వృథాగా పోతున్నాయి. అయినా అటువైపు అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఈ పైపు లీకేజీ వలన పల్లపు ప్రాంతంలో ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాలలో నీరు చేరుకుని కుంటలుగా ఏర్పడటం వల్ల దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం పాలవుతున్నామని అక్కడ నివసించే ప్రజానీకం అంటున్నారు. నిత్యం నీరు ఈ పల్లపు ప్రాంతాల్లో చేరుకోవటం వల్ల డ్రైనేజీ పరిస్థితి సరిగా లేక అనేక రోగాలు బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఈ మిషన్ భగీరథ పైపు లీకేజీని పునరుద్ధించాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

## సిద్దిపేట జిల్లా నకిలీ విలేకర్ పై కేసు నమోదు



**చర్చ:- కోహెడ :** ధర్మసాగర్ పల్లి కోహెడ మండలానికి చెందిన పొన్నాల సంజీవ్ తండ్రి సాయిలు అను వ్యక్తి గూడాలదుర్గ రాంబాబు తండ్రి నాగరాజు సిద్దిపేట పట్టణానికి చెందిన వ్యక్తి గత నాలుగు వారాలుగా కోహెడలోని చిరు వ్యాపారులకు డబ్బులు వడ్డీకి ఇస్తూ వ్యాపారం చేస్తున్నాడు నాలుగు వారాల నుండి పొన్నాల సంజీవ్ అను వ్యక్తి గూడాల దుర్గ రాంబాబుకు ఫోన్ చేసి నేను ప్రెస్ రిపోర్టర్ ని అని బెదిరిస్తూ భయానికి గురి చేస్తూ నాకు డబ్బులు ఇవ్వాలి లేదంటే నీ గురించి పేపర్ లో రాస్తా అని అతనికి వాట్సాప్ ద్వారా ఫోన్ ద్వారా బెదిరించినాడు దుర్గ రాంబాబు ఫిర్యాదు మేరకు నకిలీ రిపోర్టర్ అయినా పొన్నాల సంజీవ్ పై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడమైనది ఇలాగే ఎవరైనా బెదిరించినచో వారి పైన చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది అని కోహెడ ఎస్సై పి అభిలాష్ తెలిపారు

# పత్తి వరి ఐకెపి సెంటర్ల కొనుగోలు వేగవంతం చేయాలి

● మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి :** అధికారులు, రైస్ మిల్లర్లు రాత్రి ,పగలు పనిచేసి ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.అకాల వర్షాలు ,తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున ,అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వచ్చే నెల రోజులపాటు కొనుగోలు కేంద్రాలకు దాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధాన్యం సేకరణను పూర్తిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, మిల్లర్లు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తేమ, తరుగు, తాలు వంటి విషయాలతో రైతులను సతాయించవద్దని ఆయన కోరారు. ఎండలు బాగా వస్తున్నందున రైతులు పగటిపూట ధాన్యాన్ని అరబెట్టుకోవాలని ,సరైన తేమ వచ్చిన వెంటనే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లను,ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు టపాలిన్లను తెప్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు,మిల్లులలో నైట్ షిఫ్టు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని ,రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధాన్యం సేకరణలో రెండవ స్థానం పొందినని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలును సవ్యంగా చేయాల్సిందిగా కోరారు.

పత్తి కొనుగోలపై మంత్రి సమీక్షిస్తూ సీసీఐ నిబంధనల సడలింపు కు సంబంధించి ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ,రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు ఉన్నామని, పత్తి కొనుగోలు విషయంలో ఇదివరకే మిల్లర్లతో మాట్లాడటం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈ వానాకాలం లో జిల్లాలో 6,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నదని, నల్గొండ నియోజకవర్గంలో ఎక్కువగా దొడ్డు ధాన్యం వస్తున్నదని, ఇప్పటివరకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్నాయని, తుఫాను వల్ల ధాన్యం సేకరణకు ఇబ్బంది కలిగిందని ,అయినప్పటికీ 40 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సీజన్లో ఒక్కరోజు 36 కోట్లు చెల్లించిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో తుఫాను వల్ల తడిసిన 4600 మె. టన్నుల ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో గోదాం సమస్యను దృష్టిలో ఉంచుకొని పెద్ద వేర్ హౌస్ గోదాం నిర్మాణం అవసరమని, సైలోసిస్టంలో గోదాము ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

రైస్ మిల్లర్లు నారాయణ, భద్రం, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ కోట జిల్లాకు ఎక్కువగా ఇప్పించాలని, బకాయి ఉన్న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ బకాయిలను వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ జిల్లాకు బాయిల్డ్ రైస్ కోటా ఎక్కువగా ఇచ్చే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతామని, అదేవిధంగా పత్తి కొనుగోలు విషయమై ఢిల్లీలోని అధికారులతో ఇదివరకే మాట్లాడడం జరిగిందని, బకాయిల విషయంలో ఎఫ్సీఐ అధికారులతో మాట్లాడి ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారువెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యా నాయక్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**చర్చ, కొత్తగూడెం :** ఈనెల 12 నుండి 19వ తేదీ వరకు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలను నిర్వహి స్తున్నట్లు అడిషనల్ కలెక్టర్ విద్యా చందన (లోకల్ బాడీస్), జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో వారోత్సవాల పోస్టర్‌ను వారు ఆవిష్క రించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని లైన్ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు ఈ వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులు ఆదరణకు నోచుకోవడం లేదని, కొంతమంది కుటుంబ సభ్యులు వృద్ధుల పోషణ బాధ్యతలు నిర్వహించకుండా వారిని హింసిస్తున్నారని, వయో వృద్ధులకు ఉన్న చట్టం, హక్కును అందరికీ తెలిసేలా ఈ వారం రోజులు గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సైదులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు నాగేశ్వర రావు, సందీప్, బ్రహ్మ కుమారి మహేశ్వరి, సిడిపివోలు పద్మ, లక్ష్మీ ప్రసన్న, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ కల్తీ నెయ్యి కేసు సీబీఐకి ధర్మారెడ్డి కీలక సమాచారం

**తిరుపతి , నవంబర్ 12:** టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డిఅప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు.టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలెబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి అప్పట్లో ఈవోగా ఉన్న అనిల్ కుమార్ సింగాల్‌ను ఉపయోగించుకుని కల్తీ నెయ్యికి కారణమైనట్టు ధర్మారెడ్డి బాంబు పేల్చారు.

# యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాల్సిందే

**ప్రకాశం, నవంబర్ 12:** వెలిగొండ ప్రాజెక్టు పనులను మంత్రి నిమ్మల రామానాయుడు (బుధవారం) పరిశీలించారు. వారం రోజుల వ్యవధిలోనే రెండోసారి ప్రాజెక్టును మంత్రి పరిశీలించారు. మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో పరిశీలించారు. ఇటీవల ఫీడర్ కెనాల్ గండి పూడిక పనులు, టన్నెల్స్‌లో డీవాట రి ంగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.యుద్ధ ప్రాతిపదికన టన్నెల్ డివాటరింగ్ పనులు పూర్తి చేయమని ఆదేశించినా పూర్తి కాకపోవడం పై అధికారులు, ఏజెన్సీపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి చేయాలనే లక్ష్యం ప్రభుత్వానికి ఉంటే సరిపోదని.. ఏజెన్సీలకు, అధికారులకు కూడా ఉండాలన్నారు. 2026 కల్లా వెలిగొండ పూర్తి చెయ్యాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా పనులు చేయడంపై నిర్లక్ష్యం వహిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లక్ష్యం మేరకు వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా చంద్రబాబు ఆదేశాలతో నిరంతరం పర్యవేక్షణ చేస్తానని మంత్రి చెప్పారు. వెంటనే టన్నెల్స్‌లో లైనింగ్, బెంచింగ్ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు, ఏజెన్సీకి మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# రోడ్డుపై అంబటి రాంబాబు రచ్చ రచ్చ

**గుంటూరు:** వైసీపీ ప్రజాపోరులో ఉద్రిక్తత నెలకొంది. వైసీపీ ర్యాలీకి అనుమతి లేదంటూ కంకరగుంట ఫ్లైఓవర్ దగ్గర వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన అంబటి రాంబ ాబు రెచ్చిపోయి ప్రవర్తించారు. బారికే డ్లను తోసేసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ టెన్షన్ వాతా వరణం నెలకొందికాగా, నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ 'ప్రజాపోరు' నిరసన ర్యాలీ చేపట్టింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు ముందు గానే స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనలని అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. అయినప్పటికి అధికారుల ఆదేశాలను వైసీపీ ఏ మాత్రం లెక్కచేయకుండా రోడ్డుపై ర్యాలీ చేపట్టింది. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు ఎంతగా చెబుతున్నా వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు వినకుండా పోలీసులతోనే దురుసుగా ప్రవర్తించి రచ్చ రచ్చ చేశారు.

# డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు హోంమంత్రి అనిత స్ట్రాంగ్



**అనకాపల్లి జిల్లా, నవంబరు12:** తమ ప్రభుత్వంలో గంజాయిపై ఉక్కుపాదం మోపామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగ లపూడి అనిత వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో ఈగల్ అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగహన కల్పించాలని సూచించారు. గంజాయి మత్తులో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని మార్గనిర్దేశం చేశారు. (బుధవారం) అనకాపల్లి జిల్లా వేదికగా ప్రసంగించారు హోం మంత్రి వంగలపూడి అనిత.'మన భవిష్యత్ - మన చేతుల్లోనే ఉంది'. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. యువత భవిష్యత్ చాలా ముఖ్యమని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఎన్డీపీఎస్ యాక్ట్ కఠినంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎంతో కృషి చేస్తోందని ప్రశంసించారు. డ్రగ్స్‌పై ఏపీలో నిఘా పెరిగిందని.. కఠినతరమైన శిక్షలు, చట్టాలు ఉన్నాయని హెచ్చరించారు. గంజాయి రవాణా చేసిన, గంజాయి సేవిస్తున్నా వెంటనే 1972 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం అందగానే పోలీసులు వస్తారని, చట్టపరంగా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత.ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ..కాగా, (బుధవారం) మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పాయకరావుపేటలో సైకిల్ ర్యాలీని ప్రారంభించారు హోం మంత్రి అనిత. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొన్నారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 25 రోజుల పాటు, సుమారు 500 కిలోమీటర్లకు పైగా సైకిల్ ర్యాలీ నిర్వహించ నున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో పాయకరావుపేటలో విద్యార్థులతో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంతగానో అలరించింది. 'మాదకద్రవ్యాలు వద్దు - జీవితమే ముద్దు' అంటూ ఫ్లాష్‌మాబ్‌లో విద్యార్థులు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు హోం మంత్రి అనిత.

# జగన్ హయాంలో టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి పేదలను అప్పుల్లోకి నెట్టారు



**అమరావతి, నవంబరు12 :** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని గత ఐదేళ్లలో భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్, ఆయన అనుచరులు భారీ దోపిడికి తెర లేపారని ఆరోపించారు.పేదవాడి ఇంటికి సెంటు స్థలం ఇచ్చి తాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో జగన్ సేదతీరేవారని ఎద్దేవా చేశారు.సెంటు పట్టా పేరుతో జగన్ అండ్ కో రూ.7,500 కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను కూడా పంచకుండా వాటిని తాకట్టు పెట్టి పేదలను అప్పుల ఊబిలోకి జగన్ అండ్ కో నెట్టారని మండిపడ్డారు. (బుధవారం) ఏపీ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు అనగాని సత్యప్రసాద్.ఈ రోజు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు అని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరికీ సొంతిళ్లు ఉండాలనేది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయమని.. దీనిని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో 16 నెలల్లోనే మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని వ్యాఖ్యానించారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేశామని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019లోపు పట్టణాల్లో సెంటున్నర, గ్రామాల్లో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిచారని పేర్కొన్నారు. కానీ జగన్ మాత్రం దాన్ని సెంటుకు కుదించి పేదల ద్రోహిగా మారారని విమర్శించారు. 2014 నుంచి 2019లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందించిందని స్పష్టం చేశారు. ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తామని జగన్ చెప్పారని.. కానీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి అనగాని సత్యప్రసాద్.పేదలకు ఇళ్లు ఇవ్వకుండా జగన్ హయాంలో రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని పేదలకి కూడా తమ ప్రభుత్వం సాయం చేస్తోందని భరోసా కల్పించారు. పేద, మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తామని ప్రకటించారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.


# ఏపీలో రూ. 27 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్



**అమరావతి, నవంబరు12 :** ఏపీకి భారీ పెట్టుబడులు రానున్నాయి. ఇటీవల అమరావతి సచివాలయంలో జరిగిన 12వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సా హక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో.. వివిధ కంపెనీలు సమర్పించిన రూ. 1,01,899 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. తాజాగా అందులో పలు ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు సంబంధించి దాదాపు రూ. 27 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆయా కంపెనీలకు భూముల కేటాయింపు, ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతులు జారీ చేసింది. అంతేకాకుండా రాయితీ ధరలపై భూములు కేటాయించే ప్రతిపాదనలకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా దాదాపు 44 వేల మంది ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా.విశాఖపట్నంలో ఐటీ పెట్టుబడులుక్వార్క్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ విశాఖపట్నంలో రూ. 115 కోట్ల పెట్టుబడితో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ కంపెనీ ద్వారా 2 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ కంపెనీకి ఏపీ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 కింద ప్రోత్సాహకాలు, రాయితీలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీకి కాపులుప్పాడ దగ్గర ఎకరా రూ. కోటి చొప్పున 4 ఎకరాలను కేటాయించింది. అయితే తొలి దశ కార్యకలాపాల ప్రారంభానికి రెండేళ్ల గడువు విధించింది.విశాఖపట్నం మధురవాడ దగ్గర రూ. 2,200 కోట్లతో ఐటీ పార్కు అభివృద్ధికి.. విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదనను ఆమోదించింది. ఈ సంస్థ ద్వారా 30 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఆ సంస్థకు ప్రోత్సాహకాలు, రాయితీలు చెల్లించేందు కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మధురవాడ ఐటీ హిల్స్‌లో ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,000 కోట్లతో గ్లోబల్ ఇన్నోవేషన్ సిటీ క్యాంపస్ ఏర్పాటు చేయడానికి 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన 10.29 ఎకరాలను కేటాయించింది. 10 వేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. కాగా, లీజు వ్యవధిని 99 ఏళ్లకు పెంచడానికి కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపిందిమరోవైపుకర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ. 22,976 కోట్లతో ఇండిచిప్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సంస్థ.. సిలికాన్ కార్బైడ్ డివైజ్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీ అందుబాటులోకి వస్తే.. 1,241 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు అంచనా. ఉపాధి కల్పిస్తున్నందున ఆ కంపెనీకి ప్రోత్సాహకాలను చెల్లించేందుకు అనుమతించింది. ఆ సంస్థకు రూ. 10 లక్షల చొప్పున 150 ఎకరాలు కేటాయించింది. తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీలో రూ. 550 కోట్లతో బీఎల్‌డీసీ మోటార్లు, రాగి ట్యూబ్‌ల తయారీ యూనిట్ ఏర్పాటుకు ఎస్‌సీఐసీ వెంచర్స్ ఎల్ఎల్‌పీ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు అనుమతులు మంజూరు చేసింది. ఈ కంపెనీ 1,130 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ పేర్కొంది.

# అలాంటి వారిని ఉరి తీసినా పాపం లేదు వైసీపీపై దేవినేని ఫైర్

**అమరావతి, నవంబర్ 12:** వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు న్యూస్ అందరూ చూస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు.శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హార్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హార్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు.పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసిన పాపం లేదంటూ ఫైర్ అయ్యారు.




# తాడిపత్రిలో కేతిరెడ్డి డ్రామాలు చేస్తే ఊరుకోం



**అనంతపురం, నవంబరు12 :** వైసీపీ కీలక నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి పై తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డితీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని గత ఐదేళ్లలో ఏం జరిగిందో పెద్దారెడ్డి ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. కేతిరెడ్డి తాడిపత్రి నియోజకవర్గంలో అలజడి సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తాడిపత్రిలో కేతిరెడ్డి డ్రామాలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకుంటామంటే ఎలా అని ప్రశ్నించారు. కేతిరెడ్డి నియోజకవర్గంలో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు.వైసీపీ హయాంలో తాడిపత్రి అభివృద్ధికి నోచుకోలేదు..తాడిపత్రి నియోజకవర్గంలో తాము ఎక్కడా కేతిరెడ్డిని ఆపడం లేదని.. అడ్డుకోవడం లేదని స్పష్టం చేశారు.

# సర్వేల్లో నిజం లేదు 18న ప్రమాణస్వీకారం చేస్తాం



**పాట్నా:** బిహార్ ఎన్నికల ఎగ్జిట్ పోల్ ఫలితాలను ఆర్జేడీ నేత, మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ కొట్టిపారేశారు. బీజేపీ అగ్రనాయకత్వం ఆదేశాలతోనే ఈ సర్వేలు వచ్చాయని తేజస్వి అన్నారు. సాయంత్రం 7 గంటల వరకూ ఓటు వేసేందుకు జనాలు క్యూలో నిలుచున్నారని, ఓటింగ్ ముగియకుండానే ఎగ్జిట్ పోల్స్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు.'ఎగ్జిట్ పోల్స్ సరికాదు. గతంలో కంటే ఎక్కువ సీట్లు మాకు వస్తాయి. భారీ మెజారిటీతో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. పెద్దఎత్తున ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారు. వాళ్ల ఓట్లన్నీ మహాగఠ్‌బంధన్‌కు అనుకూలంగానే వేశారు. నవంబర్ 18న మేము ప్రమాణస్వీకారం చేస్తాం' అని తేజస్వి ధీమా వ్యక్తం చేశారు. కాగా, మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ బిహార్‌లో తిరిగి ఎన్డీయే తిరిగి అధికారంలోకి వస్తుందని అంచనా వేశాయి. మహాగఠ్‌బంధన్‌కు గతంలో వచ్చిన సీట్లు కూడా రావని పేర్కొన్నాయి. ఆర్జేడీ అవకాశాలను కొత్తగా ఎన్నికల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ గండికొట్టిందని అంచనా వేశాయి. మరోవైపు, మంగళవారంనాడు జరిగిన రెండో విడత పోలింగ్‌లో 69 శాతంతో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. నవంబర్ 6న జరిగిన తొలి విడత పోలింగ్‌లో 65.9 శాతం పోలింగ్ నమోదైంది. దీంతో భారీగా పెరిగిన ఓటింగ్ శాతం తమకు అనుకూలంగా వచ్చినట్టు ఇటు ఎన్డీయే, అటు మహాగఠ్‌బంధన్ అంచనా వేస్తున్నాయి. ఓటరు తీర్పు ఏమిటనేది నవంబర్ 14న కౌంటింగ్ తరువాత స్పష్టమవుతుంది.

# సాయుధ దళాల భవిష్యత్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**ఢిల్లీ:** ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది భారత సైన్యం భవిష్యత్, దిశ, సాంకేతిక మార్పులు, మానవ కేంద్రీకృత విధానంపై సుదీర్ఘంగా మాట్లాడారు. సాంకేతికత, భౌగోళిక కలయిక, సాంకేతికత-భూమి మధ్య సమతుల్యత భవిష్యత్‌లో చాలా కీలకమన్నారు. భారత భౌగోళిక స్థానం బట్టి కరెన్సీ ఆఫ్ విక్టరీగా ఉంటుందన్నారు. ట్రంప్, పుతిన్ అలాస్కాలో చర్చల సమయంలో భూమిపై దృష్టి పెట్టారని.. సాంకేతికత మనకు భూమిపై ప్రయోజనాన్ని ఇవ్వాలన్నారు. భూమిపై స్మార్ట్ బూట్స్, బాట్స్ రెండూ ఉంటాయని.. దీని అర్థం సైనికులు, యంత్రాలు కలిసి పని చేయడమన్నారు. అయితే, యుద్ధ సమయంలో సాంకేతికత కొన్నిసార్లు విఫలం కావొచ్చని.. కాబట్టి సైనికులు సాంకేతికత లేకుండా పోరాడగలగాలన్నారు. దీన్ని మేఘ-కేంద్రీకృత, నెట్‌వర్క్-కేంద్రీకృత యుద్ధం మిశ్రమంగా ఆయన అభివర్ణించారు.ప్రపంచం ప్రస్తుతం ఇండస్ట్రీ 4.0ని దాటి ఇండస్ట్రీ 5.0 వైపు కదులుతోందని ఆర్మీ చీఫ్ తెలిపారు. ఇండస్ట్రీ 4.0 ఏఐ, క్వాంటం టెక్నాలజీ వంటి వాటి గురించి మాట్లాడిందని. కానీ టెక్నాలజీ మానవులను భర్తీ చేయకూడదని, వాటిని పూర్తి చేయాలని 5.0 గ్రహించిందన్నారు. మానవ కేంద్రీకృత సాంకేతికతను స్వీకరించే దిశగా మనం కదులుతున్నందున ఇది భారత సైన్యానికి చాలా ముఖ్యమన్నారు. ఐఏ ద్వారా మానవ విస్తరణ దిశలో మనం ఆలోచించాలని చెప్పారు. ప్రపంచం మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, గేమ్ కన్సోల్‌లు, 7-నానోమీటర్ మైక్రోచిప్‌లను కలిగి ఉన్న టెక్నాలజీ జనరేషన్-7 వైపు కదులుతోందని పేర్కొంటూ జనరల్ ద్వివేది అత్యాధునిక టెక్నాలజీపై స్పందించారు. భారత సైన్యం వాటి ప్రయోజనాలను పెంచుకోగలదని నిర్ధారించుకోవడానికి మనం ఈ సాంకేతికతలన్నింటినీ కలిపి సమగ్రపరచాలన్నారు. వారసత్వ వ్యవస్థలు అదృశ్యం కావని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు. అవి కనీసం రాబోయే ఐదు నుంచి ఐదేళ్ల వరకు కొనసాగుతాయని.. కాబట్టి మనం వాటిని మెరుగుపరచి సమర్థవంతంగా చేయాలన్నారు. డిజిటల్, భౌతిక మౌలిక సదుపాయాల్లో ఇంకా ఖాళీలున్నాయని చెప్పారు. నెట్‌వర్క్ స్పెక్ట్రం పూర్తిగా పరిణతి చెందలేదని.. ఉపగ్రహ ప్రాజెక్టులు కూడా మూడు సేవల్లో సమయం తీసుకుంటున్నామయని.. 2027 నాటికి దాదాపు 2.3 మిలియన్ల ఏఐ సంబంధిత ఉద్యోగులు ఉంటాయన్నారు. కానీ నైపుణ్యం కలిగిన మానవశక్తి సగం లేదంటే దాదాపు 1.2 మిలియన్లు మాత్రమే ఉంటుందని చెప్పారు. ఇదే జరిగితే సైన్యం ఏఐ సేవలను అవుట్‌సోర్స్ చేయాల్సి వస్తుందన్నారు. ఇది ఖరీదైన ప్రతిపాదన అవుతుందని.. అందుకే మనం ఈ రోజు నుంచే సిద్ధం కావాలని.. పాఠశాలల్లో ఏఐ నైపుణ్యాన్ని ప్రవేశపెట్టా లన్నారు. సైన్యంలో ఏఐ నిపుణులకు శిక్షణ ఇవ్వాలన్నారు. రక్షణ సేకరణ వ్యవస్థలో ఇటీవల ప్రధాన సంస్కరణలు జరిగాయని చెప్పారు. కొత్త రక్షణ సముపార్జన విధానం వేగంగా అభివృద్ధి చెందుతోందని.. డిసెంబర్ నాటికి ఖరారవుతుందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలవుతుందన్నారు. దేశంలో కొన్ని కీలక టెక్నాలజీ ఇంకా అభివృద్ధి కాలేదని.. ప్రస్తుతం దిగుమతులపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. సైబర్, డేటా వల్నరబిలిటీస్ లోపాలు ప్రధాన సవాల్‌గా ఆయన అభివర్ణించారు.

# 200 ఐఇడి లతో 26/11 తరహా కుట్రకు ప్లాన్ - తవ్వే కొద్దీ వెలుగులోకి సంచలన విషయాలు



**ఢిల్లీ:** ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన వెనుక ఉగ్రవాదుల పెద్ద కుట్ర బయటపడుతోంది. దర్యాప్తు అధికారులు తవ్వే కొద్దీ ఘటనకు సంబంధించిన సంచలన వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదులు 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు పథక రచన చేసినట్లు తేలింది. వారి లక్ష్యంలో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి ప్రముఖ కట్టడాలు కూడా ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.పాక్ ఆధారిత ఉగ్ర ముఠా జైషే మహ్మద్ సంబంధాలుఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే పలు అనుమానితులను, నిందితులను విచారించిన అధికారులు, వారివద్ద నుంచి కీలకమైన సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. దాడి వెనుక పాక్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే జైషే మహ్మద్‌ఉగ్ర ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. వైద్యుల టెర్రర్ మాడ్యూల్‌గా పిలుస్తున్న ఈ గ్రూప్ ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా విధ్వంసకర దాడులకు సిద్ధమవుతోందని అధికార వర్గాలు తెలిపాయి.200 ఐఈడీల తయారీ- భారీ బాంబు కుట్రదర్యాప్తు సంస్థల వివరాల ప్రకారం, టెర్రర్ మాడ్యూల్ జనవరి నెల నుంచే పథకం ప్రకారం పనిచేస్తోంది. అత్యంత శక్తివంతమైన సుమారు 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తేలింది. వీటిని ఉపయోగించి ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాలతో పాటు రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద భారీ పేలుళ్లకు పన్నాగం పన్నారు. ఈ ఉగ్రవాద ముఠా కేవలం రాజధానికే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా వరుస దాడులకు సిద్ధమవుతోందని సమాచారం.2900 కిలోల పేలుడు పదార్థాల స్వాధీనంటెర్రర్ మాడ్యూల్ నెట్‌వర్క్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా చేసిన ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ వంటివి సీజ్ చేశారు. ఈ పరిమాణం ద్వారా ఉగ్రవాదులు పెద్ద స్థాయిలో దాడులకు సిద్ధమైనట్లు స్పష్టమవుతోంది.ఫోరెన్సిక్ పరీక్షల్లో కొత్త ఆధారాలుఎర్రకోట సమీపంలో పేలుడు జరిగిన ప్రదేశం నుంచి ఫోరెన్సిక్ నిపుణులు సుమారు 40 నమూనాలను సేకరించారు. వాటి విశ్లేషణలో అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లు లభించాయని, అదనంగా మరొక అత్యంత శక్తిమంతమైన పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తు న్నారని అధికార వర్గాలు వెల్లడించాయి.ఎన్ఐఏ దర్యాప్తు-అన్ని కోణాల్లో విచారణఢిల్లీ పేలుడు కేసును జాతీయ దర్యాప్తు సంస్థ స్వీకరించింది. ఇందుకోసం 10 మంది అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు వివరాలను సేకరించి, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తోంది. నిందితుల ఆర్థిక లావాదేవీలు, విదేశీ ఫండింగ్ మూలాలు, వారిని వెనకనుంచి నడిపిస్తున్న మాస్టర్‌మైండ్ గురించిన వివరాలు తెలుసుకునేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇంటెలిజెన్స్ బ్యూరోతో ఎన్ఐఏ చర్చలుఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు వేగం పెంచేందుకు బుధవారం సాయంత్రం ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్, ఎన్ఐఏ డీజీ మధ్య కీలక భేటీ జరగనుంది. ఉగ్రవాద నెట్వర్క్ దేశవ్యాప్తంగా విస్తరించిన దృష్ట్యా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధక చర్యలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు కేసు కేవలం ఒకే ఘటన కాకుండా, పెద్ద కుట్రలో భాగమని విచారణ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# వర్షాలతో 7500 రైతులకు నష్టం- ఒక్కొక్కరికి వ్యాపారి రూ.7500 ఆర్థిక సాయం



**గుజరాత్:** గుజరాత్‌లో ఎంతో మంది నిరుపేద బాలికలకు సాధికారత కల్పిస్తున్న 'హీరాబానో ఖామ్‌కర్, ఇప్పుడు అకాల వర్షాల వల్ల ప్రభావితమైన రైతులకు ఆశాకిరణంగా మారింది. సూరత్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పీయూశ్ భూరాభాయ్ దేశాయ్ ఒక్కో రైతుకు(కౌలుదారు) రూ. 7500 చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి కర్షకుల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారు. మొత్తం 7500 మంది రైతులకు సహాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరక సూరత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రకటించారు. అకాల వర్షాలు వల్ల? నష్టపోయిన రైతులు అక్కడి ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.పారిశ్రామికవేత్త పీయూశ్ దేశాయ్ పేద బాలికల్లో విద్యను ప్రోత్సహించేందుకు 'హిహాబానో ఖమ్కర్ ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఇప్పటివరకు 551 మంది బాలికలకు విద్యా సహాయం అందించారు. ఆదివారం (నవంబర్ 9) రోజున మరో 551 మంది బాలికలకు సహాయం చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఈ ప్రచారం ద్వారా లబ్ధిపొందిన మొత్తం బాలికల సంఖ్య 1,102కు చేరుకుంది.ఈ సందర్భంగా పీయూశ్ దేశాయ్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును బలోపేతం చేయడంలో బాలికలకు విద్య అందించడం ఉత్తమమైన మార్గం అని పేర్కొన్నారు. మోదీ దివంగత తల్లి హీరాబాయి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమనేది తన సంకల్పమని చెప్పారు. 21 వేల మంది నిరుపేద బాలికలకు, వారు చదువుకోవడానికి అయ్యే ఖర్చులను తీర్చడంలో సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామిక వేత్తలు, సామాజిక కార్యకర్తలు, విద్యా ఔత్సాహికులు పీయూశ్? దేశాయ్‌తీసుకున్న చొరవను ప్రశంసించారు. ఈ చొరవ సమాజంలో ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. దేశాయ్ సమాజానికి నిజమైన ప్రేరణ అని అభివర్ణించారు. బనస్కాంత జిల్లాలోని నానోటా గ్రామానికి చెందిన పీయూష్‌భాయ్ దేశాయ్ ప్రస్తుతం సూరత్‌లో వస్త్రాలు, రియల్ ఎస్టేట్, ఆర్థిక రంగాల్లో తన వ్యాపారాలను నడుపుతున్నారు. ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా 'హీరాబానో ఖామ్‌కర్‌ను ప్రారంభించారు. ఈ ప్రచారం బాలికల విద్యకు కావాల్సిన వనరులను అందిస్తోంది. బాలికలకు విద్యను అందించడం వల్ల వారి పేదరికాన్ని విచ్ఛిన్నం చేయడమే కాకుండా, ఆర్థికంగా బలపడటానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి అవకాశం కల్పిస్తాయని పీయూశ్ పేర్కొన్నారు. 'హీరాబానో ఖామ్‌కర్' ప్రచారం తన జీవితంలో అత్యంత సంతృప్తికరమైన పని అని ఆయన అంటున్నారు. కాగా ఈ ప్రచారాన్ని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ప్రారంభించారు.

# నన్ను క్షమించండి ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం




**ఢిల్లీ:** రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తాను చేసిన తప్పులకు సారీ చెబుతూ సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. సర్వీసులో ఉండగా వారిపట్ల తాను అనుచితంగా ప్రవర్తించానని, అందుకు చింతిస్తున్నానని వీడియోలో పేర్కొన్నారు.ఆయన వీడియోలో మాట్లాడుతూ.. గతేడాది సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్‌కు గురయ్యాను. ఏం తప్పు చేశాననే అంశంపై తీవ్రంగా ఆలోచించా.. 30 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశా.. నా సర్వీస్‌లో ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంపాదించలేదు.. చట్టానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు.. 2000-2004 వరకు గుంటూరు, విజయవాడలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశా.. గుంటూరు, విజయవాడకు చేసిన సేవలు నన్ను హీరోని చేశాయి, కానీ.. ఒక్క తప్పుతో హీరోగా ఉన్న నేను విలన్‌గా మారిపోయి.. సమాజం పెట్టిన టెస్టులో నేను ఫెయిల్ అయ్యాను. తప్పు చేశాననే భావనతోనే అప్లయ్ చేశాను.2020లో ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన సమయంలో.. ఏబీ వెంకటేశ్వరరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆఫీస్ నుంచి ఫైల్ వచ్చింది. నాకంటే ఏబీ వెంకటేశ్వరరావు ఐదేళ్ల సీనియర్ ఆఫీసర్.. డీజీపీ ఆఫీస్ ఫైల్ ప్రకారమే .. ఏబీవీపై చర్యలు తీసుకోవచ్చని చెప్పాను. ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో నేను చేసిన తప్పు అర్థమైంది.. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్ విషయంలోనూ తప్పు జరిగిందంటూ ఏబీ వెంకటేశ్వరరావు, కృష్ణకిషోర్‌కు క్షమాపణలు చెప్పారు.

## ప్రధాని దీర్ఘకాల దృష్టి కాశి తమిళ సంగమం




**చెన్నై:** దేశంలోని అన్ని ప్రాంతాలకు కాశితో సంబంధాలున్నాయని గవర్నర్ ఆర్ఎన్ రవి పేర్కొన్నారు. స్థానిక ఐఐటీ మద్రాసు క్యాంప్‌సలో 'కాశి తమిళ సంఘం 4.0'ను సోమవారం గవర్నర్ ఆర్ఎన్ రవిప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... కాశి తమిళ సంగమం ప్రధాన మంత్రి మోదీ దీర్ఘకాల దృష్టి అన్నారు. ఆధ్యాత్మిక రాజధాని కాశితో, దేశంలోని అన్ని ప్రాంతాలకు సంబంధాలున్నాయని తెలిపారు. కాశి తమిళ సంగమం లాంటి కార్యక్రమం నిర్వహించడం కష్టతరమైనదన్నారు.ప్రజలను ఎంపిక చేసి వారిని తీసుకెళ్లడం సామాన్య విషయం కాదన్నారు. ఈ పనులను ఐఐటీ డైరెక్టర్ కామకోటి చక్కగా నిర్వహించారని కొనియాడారు. సంస్కృతి అనేది ప్రభుత్వం నడిపేది కాదని, అది ప్రజల నుంచి పుడుతుందన్నారు. అలాంటి దానిని రాజకీయం చేయవద్దని సూచించారు. ఈ ఏడాది కాశి తమిళ సంగమం వేడుకలు 'తమిళం నేర్చుకోండి' అనే శీర్షికన నిర్వహించనున్నామన్నారు.ఉత్తరప్రదేశ్ నుంచి 300 మంది విద్యార్థులు తమిళం నేర్చుకునేందుకు రాష్ట్రానికి వచ్చారని తెలిపారు.ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా తమిళం నేర్చుకునేలా కేంద్ర ప్రభుత్వం నిరంతరం ప్రయత్నిస్తోందన్నారు. అసోం నుంచి వచ్చిన విద్యార్థులకు రాజ్ భవన్‌లో తమిళం నేర్పించామన్నారు. 'ఒకే భారతం-అత్యున్నత భారతం' అనేది రాజకీయ నినాదం కాదని గుర్తించుకోవాలన్నారు. ఒకే కుటుంబ సభ్యులు కలిగిన పవిత్ర దేశమని, సాంస్కృతిక వారసత్వాన్ని, మనం కోల్పోయిన వాటిని తిరిగి పొందేందుకు ప్రయత్నించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఐటీ మద్రాసు డైరెక్టర్ కామరోటి, కేంద్ర సెమ్మొళి తమిళ పరిశోధన సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుధా శేషయన్, ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ చంద్రశేఖరన్, పారిశ్రామికవేత్త నల్లి కుప్పుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శివసేన, ఎన్‌సీపీ పార్టీలు ఎవరివో తేల్చనున్న సుప్రీం




**మహారాష్ట్ర :** రాజకీయాలను కుదిపేస్తున్న రెండు కీలక ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనున్నది. రెండు ప్రధాన పార్టీలైన శివసేన, ఎన్‌సీపీ పార్టీ నేతల మధ్య విభేదాలతో రెండువర్గాలగా చీలిపోయిన విషయం తెలిసిందే. రెండు పార్టీల మధ్య ఎన్నికల గుర్తుల మధ్య వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ అంశంలో సుప్రీంకోర్టు జనవరి 21న తుది విచారణ జరుపనున్నది. ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని శివసేనగా గుర్తించి. విల్లు, బాణం ఎన్నికల గుర్తులను ఈసీ కేటాయించడాన్ని సవాల్ చేస్తూ శివసేన ( సుప్రీం కోర్టును ఆశ్రయించింది. బుధవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం తుది విచారణను వాయిదా వేసింది.ఎన్‌సీపీ (అజిత్ పవార్)కి ఈసీ గడియారం గుర్తును కేటాయించడాన్ని ఎన్‌సీపీ (శరద్ పవార్) దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. రెండు కేసుల్లోని అంశాలను గుర్తించి.. రెండు కేసులను కలిపి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ కేసులో వచ్చే ఏడాది జనవరి 21న విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. అవసరమైతే జనవరి 22న విచారణ కొనసాగించేందుకు వీలుగా.. మరుసటి రోజు ఇతర అత్యవసర అంశాలపై జాబితా చేయొద్దని జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. శివసేన (%ఖడీ%) సీనియర్ తరపున అభిషేక్ మను సింఘ్వి, దేవదత్ కామత్ హాజరయ్యారు. మరో వైపు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, ఎన్‌కే కౌల్ హాజరయ్యారు.


## అంతర్జాతీయ విద్యార్థులకు కెనడా షాక్



**ఒట్టావా:** అంతర్జాతీయ విద్యార్థులకు కెనడా షాక్ ఇచ్చింది. 50శాతం స్టడీ పర్మిట్స్‌ను తగ్గించేందుకు నూతన ఇమిగ్రేషన్ విధానాన్ని తీసుకొస్తున్నది. రాబోయే మూడేండ్లలో అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశం సహా తాత్కాలిక నివాస హోదా కలిగినవారి సంఖ్యను తగ్గించబోతున్నట్టు కెనడా ఫెడరల్ ప్రభుత్వం ప్రకటించింది. 2025 బడ్జెట్, ఇమిగ్రేషన్ ప్లాన్‌లో భాగంగా కెనడా తాజాగా ఈ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్లతో వస్తున్న ఆదాయంపై కెనడా యూనివర్సిటీలు, కాలేజీలు ఎక్కువగా ఆధారపడ్డాయి. విధానంతో వాటి ఆదాయాలు పడిపోవటం ఖాయం.

# మీకు కూడా గోర్లు కొరికే అలవాటు ఉందా

**చాలామందికి ఉండే బాడ్ హ్యాబిట్స్ లో గోర్లు కొడకడం కూడా ఒకటి. కొంతమంది ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు మరికొందరు అనవసరంగా గోర్లు కొరుకుతూ ఉంటారు. నిజానికి గోర్లు కొరకడం అన్నది నిజంగా ఒక చెడ్డ అలవాటు అని చెప్పవచ్చు. ఇలా గోర్లు కొరకడం అన్నది ఆరోగ్యపరంగానే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా మంచిది కాదు. కొందరు టైం పాస్ కోసం కూడా గోర్లు కొరుకుతూ ఉంటారు. అది చెడ్డ అలవాటు అని తెలిసి కూడా చాలామంది మానుకోరు. ఒకవేళ మీకు కూడా గోర్లు కొరకే అలవాటు ఉంటే వెంటనే మానుకోండి. మరి గోర్లు కొరకడం వల్ల ఎటువంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..**



గోరు కొరకడం వల్ల దంతాలు పగిలిపోవచ్చు. పళ్ల మీద ఉండే రూట్ తొలగిపోతుంది. దంతాల నష్టానికి కూడా దారి తీస్తుంది. దంతాలు దెబ్బతినడమే కాకుండా గోళ్లలో ఉండే బ్యాక్టీరియా నోటిలోకి చేరిపోతుంది. అవి శుభ్రంగా కనిపించనప్పటికీ కంటికి కనిపించని కోలి, సాల్మోనెల్లా వంటి ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇవి రోగాల్ని వ్యాప్తి చేస్తాయి. గోళ్ళు కొరికినప్పుడు ఈ బ్యాక్టీరియా వేళ్ళ నుంచి నోట్లోకి వెళ్ళి పేగులకు వ్యాపిస్తుంది. ఇది తీవ్రమైన జీర్ణాశయాంతర ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. గోరు కొరికేవారికి బ్రక్సిజమ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అంటే నిద్రలో పళ్ళు కొరికే అలవాటు వస్తుంది. దీని వల్ల తలనొప్పి, ముఖం నొప్పి, చిగుళ్ళు వాపు, దంతాలు సున్నితత్వం, దంతాలు విరిగిపోవడం కూడా జరుగుతుంది. ఇవే కాదు నిద్రలో పళ్ళు కొరికే సమస్య వల్ల నిద్రకి ఆటంకం ఏర్పడుతుంది. దీని వల్ల ఇతర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అదే పనిగా గోళ్ళు కొరుక్కునే వ్యక్తులు

పరోచినియా బారిన పడతారు. ఇది చేతి వేళ్ళపై ఇన్ఫెక్షన్, ఎరుపు, వాపు, చీముకు కారణమవుతుంది. శస్త్ర చికిత్స ద్వారా గోరు తీసేయాల్సిన పరిస్థితి వస్తుంది. పిల్లలు, యుక్త వయసు వాళ్ళు గోరు కొరకడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. కొందరు గోర్లు పెరగకుండా ఉండడం కోసం అలా కొరుకుతూ ఉంటాము అని చెబుతూ ఉంటారు. అయితే అలా ఆలోచించేవారు గోర్లను కొరకడానికి బదులుగా నెయిల్ కట్టర్ సహాయంతో గోర్లను కత్తిరించుకోవడం మంచిది.

## కాఫీ/టీ తాగిన వెంటనే నీళ్లు తాగుతున్నారా?

**కాఫీ, టీలు శరీరానికి శక్తినిచ్చి, మనస్సును రిలాక్స్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఇలాంటి కాఫీ, టీలు తాగుతూ చాలా మంది తప్పు చేస్తుంటారు. అంటే కాఫీ లేదా టీ తాగిన తర్వాత నీళ్లు తాగడం. ఈ రకమైన అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని మీకు తెలుసా? కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో కింద చూద్దాం.**



1. కడుపు సమస్యలు.. టీ లేదా కాఫీ తాగిన తర్వాత చల్లని నీరు తాగడం వల్ల పొట్టలో రకరకాల సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే కడుపునొప్పి, అసిడిటీ, మలబద్ధకం, జీర్ణ సమస్యలు వస్తాయి.
2. దంతాలకు హానికరం.. పళ్లపై మరకలు పడకుండా ఉండేందుకు కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగుతామని చాలా మంది కారణం చెబుతుంటారు. కానీ నిజానికి వేడివేడి కాఫీ, టీ, చల్లటి నీళ్లు తాగడం వల్ల పళ్లలో రకరకాల సమస్యలు వస్తాయి. ఎందుకంటే చల్లని పానీయం తర్వాత వేడి పానీయం తాగడం వల్ల నోటిలోని నరాలకు మరియు దంతాల పై పొరకు సమస్యలు వస్తాయి.
3. ముక్కు నుండి రక్తం,,, కొంతమందికి కాఫీ లేదా టీ తాగిన తర్వాత ముక్కు నుండి రక్తం కారుతుంది. ముక్కు నుండి రక్తం రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఇలా ముక్కు నుంచి రక్తం కారుతున్నట్లయితే వెంటనే కాఫీ, టీలు తాగి నీళ్లు తాగే అలవాటు మానేయండి.
4. జలుబు మరియు దగ్గు... మంచి వేడి కాఫీ లేదా టీ తాగిన వెంటనే చల్లని నీరు తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. అదనంగా, ఈ అలవాటు గొంతులో అడ్డంకిని కలిగిస్తుంది మరియు బొంగురుపోయే సమస్యను కూడా కలిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగకండి.

నిరాకరణ: పైన ఇవ్వబడిన సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న ఊహలు మరియు సమాచారంపై ఆధారపడి ఉంటుంది మరియు విశ్వసనీయతకు హామీ లేదు. తెలుగు బోల్డ్ స్కై కథనానికి సంబంధించిన సమాచారాన్ని ధృవీకరించలేదు. మరియు మా ఏకైక ఉద్దేశం సమాచారాన్ని అందించడమే. దానిని ఇలా తీసుకోవాలి సమాచారం మాత్రమే. ఏదైనా సమాచారం లేదా ఊహను సాధన చేయడానికి లేదా అమలు చేయడానికి ముందు. , దయచేసి సంబంధిత నిపుణులను సంప్రదించండి.

## కీళ్ల నొప్పులు తగ్గాలంటే పరగడుపున నెయ్యితో అలా చేయాల్సిందే?

నెయ్యి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. చాలామంది అనేక రకాల వంటకాల తయారీలో, అలాగే అనేక స్వీట్లు తయారీలో కూడా నెయ్యిని ఉపయోగిస్తూ ఉంటారు. వేడి వేడి అన్నం ముద్ద పప్పు, ఆవకాయలో కొంచెం నెయ్యి వేసుకుని తింటే ఆ టేస్టే వేరు అని చెప్పవచ్చు. అలాగే నెయ్యి తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వైద్యులు కూడా మన డైట్ లో నెయ్యిని చేర్చుకోమని చెబుతూ ఉంటారు. నెయ్యి యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం నెయ్యి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర కొవ్వుని తగ్గిస్తుంది. ఎముకలు, కీళ్లని బలపరుస్తుంది. రక్తాన్నిశుద్ధి చేస్తుంది. శరీర కణజాలాలు ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి కూడా నెయ్యి ఎంతో బాగా ఉపయోగపడుతుంది అంటున్నారు వైద్యులు. అదేలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యిని కొద్ది మొత్తంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బరువు తగ్గేందుకు కూడా నెయ్యి సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. విరేచనాలు వంటి జీర్ణ వ్యవస్థకి సంబంధించిన వివిధ వ్యాధుల్ని నివారించడంలో చక్కగా పని చేస్తుంది. వర్షాకాలంలో పొట్ట, జీర్ణక్రియకి సమస్యలు ఎక్కువగా తెస్తుంది. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో కలిపి నెయ్యి తీసుకుంటే జీర్ణ సమస్యలు పరిష్కారం అవుతాయి. పేగు గోడల్ని శుభ్రం చేస్తుంది. కడుపు నొప్పి, ఉబ్బరం, మలబద్ధకం సమస్యలని నివారిస్తుంది. ఉదయాన్నే ఒక టీ సూపన నెయ్యి తీసుకుంటే శరీరం నుంచి టాక్సిన్స్, కొవ్వుని బయటకి పంపిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడే గుణాలు, అమైనో ఆమ్లాలు నెయ్యిలో ఉన్నాయి. ఇవి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తాయి. శరీరమంతా రక్త ప్రసరణ వేగవంతంగా జరిగేలా చేస్తుంది. గోరువెచ్చని నీరు, ఒక టీ స్పూన్ నెయ్యి కళ్ళకి మేలు చేస్తుంది. కంప్యూటర్లు, ఫోన్లు, టెలివిజన్ అధికంగా చూడటం వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి దృష్టి సంబంధిత సమస్యలు నయం చేయడంలో సహాయపడతాయి. అదేవిధంగా ఆర్థరైటిస్ సమస్య ఉన్న వాళ్ళు వర్షాకాలంలో ఎక్కువగా ఇబ్బందులు పడతారు. అటువంటి వాళ్ళు ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కాల్షియం లోపం ఉన్న స్త్రీలు ప్రతి రోజూ ఉదయం అల్పాహారానికి ముందు నెయ్యి తీసుకుంటే ఆ లోపం నుంచి బయట పడవచ్చు.



### శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా ఉంటే

## వెంటనే ఇవి ట్రై చేయండి..!

**యూరిక్ యాసిడ్ శరీరంలో విషపూరితమైన పదార్థం. శరీరంలో ఇది పెరిగినప్పుడు కీళ్లలో నొప్పి, వాపు, కీళ్లనొప్పులు మొదలైన సమస్యలు మొదలవుతాయి. అంతే కాదు యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కాలేయం సరిగా పనిచేయదు. మనం తినేవి కూడా శరీరంలో యూరిక్ యాసిడ్‌ని పెంచుతాయి. తగ్గిస్తాయి. అందువల్ల మీరు మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. యూరిక్ యాసిడ్ స్థాయిని సాధారణంగా ఉంచే వాటిని తినండి. కాబట్టి యూరిక్ యాసిడ్ పరిమాణం పెరిగినప్పుడు ఏమి తినాలి..? ఏమి నివారించాలో ఇప్పుడు తెలుసుకుందాం.**



**అరటిపండు...** శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కొందరు కీళ్ల నొప్పులతో బాధపడవచ్చు. ఇటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో అరటిపండుని చేర్చవచ్చు. ఈ పసుపు పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని తగ్గిస్తుంది. అరటిపండ్లు తినడం వల్ల మీ జీర్ణక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**ఆపిల్...** ఆపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది యూరిక్ యాసిడ్ తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా యాపిల్‌లో ఉండే మాలిక్ యాసిడ్ యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ ను సహజసిద్ధంగా తగ్గించుకోవాలంటే ఖచ్చితంగా మీ ఆహారంలో యాపిల్ ను చేర్చుకోండి.

**కాఫీ...**అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలను సాధారణీకరించడానికి మీరు కాఫీ తాగవచ్చు. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు అధిక యూరిక్ యాసిడ్‌తో బాధపడుతున్నట్లయితే, మీ ఆహారంలో పరిమిత పరిమాణంలో కాఫీని చేర్చండి.

**నిమ్మరసం...** యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో నిమ్మరసం బాగా ప్రాచుర్యం పొందింది. యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల మీరు కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే నిమ్మరసం మీకు ఆరోగ్యకరమైన ఎంపిక.

**యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు వీటిని తినకండి...** యూరిక్ యాసిడ్ పరిమాణం ఎక్కువగా ఉంటే రెడ్ మీట్, ఆర్గాన్ మీట్, సీ-ఫుడ్స్ మొదలైన వాటిని తినడం మానుకోండి. పప్పులో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మీ శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగితే పప్పులు తినకుండా ఉండాలి. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు తీపి పదార్థాలు తినకుండా ఉండాలి. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగిపోతే అధిక రక్తపోటు, కీళ్ల నొప్పులు, కూర్చోవడంలో ఇబ్బంది, శరీరంలో వాపు వంటి సమస్యలు ఉంటాయి. అలాగే, కొన్నిసార్లు కిడ్నీ సమస్యలు, గుండెపోటు వంటి ప్రమాదకరమైన వ్యాధులు తలెత్తుతాయి. యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నట్లయితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించాలి.

## బాడీ స్ప్రే ఎక్కువగా వాడుతున్నారా...

# అయితే ప్రమాదమే





ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా బాడీ స్ప్రే ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా చెమట వాసన రాకుండా ఉండడానికి ఉదయం లేచినప్పటి నుంచి ఎక్కువగా బాడీ స్ప్రేలను ఉపయోగిస్తూ ఉంటారు..మార్కెట్లోకి వచ్చిన కొత్త బ్రాండ్లను సైతం ఉపయోగిస్తూ ఉంటారు.. సువాసన మాట అలా ఉంచితే దీనివల్ల అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. వీటి గురించి పూర్తి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. డియో డ్రెంట్స్ ఎక్కువగా అండర్ ఆర్మాలలో కొట్టుకోవడం ఎక్కువగా జరుగుతోందట ఆడవారిలో ఇది వృక్షోజాలకి చాలా దగ్గర ప్రాంతము కాబట్టి ఆ స్ప్రే బ్రెస్ట్ టిష్యుల పైన తీవ్రమైన ప్రభావం చూపుతోందట ఈ రకంగా బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా ఎక్కువ శాతం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. ముఖ్యంగా ఫర్ఫ్యూమ్‌ని తయారు చేసేటప్పుడు రకరకాల కెమికల్స్ ని ఇందులో ఉపయోగిస్తూ ఉంటారు.వీటిని తయారీలో ట్రైక్లోసన్ అని పెస్టిసైడ్ కూడా ఉపయోగిం చడం జరుగుతుందట. అందువల్ల దీనిని ఎక్కువగా



ఉపయోగిస్తే చర్మానికి చాలా మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్ప్రేలో పలు రకాల పదార్థాలు ఉంటాయి ఇవి చిన్న పిల్లలు వాడితే త్వరగా రజస్వల అయ్యే అవకాశం కూడా ఉంటుందట.. గర్భిణీ స్త్రీలు పెర్ఫ్యూమ్ బాటిల్ పైన ఎక్కువ మక్కువ చూపకూడదు.. దీనివల్ల లోపల బిడ్డకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. స్ప్రే లో ఎక్కువగా ఎథనాలు అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని పొడిగా మారేలా చేస్తుందట. మార్కెట్లో దొరుకుతున్న ఫర్ఫ్యూమ్లలో ఎక్కువగా అల్యూమినియం వంటి వాటిని ఉపయోగిస్తున్నారట ఈ కారణం చేత మతిమరుపు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని కొన్ని అధ్యయనాలలో నిపుణులు తెలియజేసినట్లు సమాచారం. ఎక్కువగా స్ప్రే వాడడం వల్ల తలనొప్పి కూడా వస్తుందట.

# ది ఐస్ బాక్స్ మర్డర్స్.. నేటికీ మిస్టరీగానే!

ఉన్మాద చర్యలు ఎప్పుడూ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేస్తాయి. నిర్ఘాంతపోయే నిజాలతో గజగజా వణికిస్తాయి. నెత్తుటిధారలతో చరిత్ర పేజీలను తడిపేస్తాయి. ఆ జాబితాలోనివే అమెరికాలోనే అతి భయంకరమైన ఐస్ బాక్స్ మర్డర్స్. సుమారు 56 ఏళ్లు దాటినా నేటికీ తేలని ఆ కథేంటో ఈ వారం మిస్టరీలో చూద్దాం. 1965, జూన్ 23.. చార్ల్స్ ఫ్రెడరిక్ రోజర్స్ అనే పేరు అమెరికా మొత్తం మారుమోగిన రోజు. అతడి ఫొటోలు నాటి పత్రికల మొదటి పేజీల్లో పడ్డాయి. మోస్ట్ పాపులర్‌గా కాదు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా. అసలు ఎవరీ రోజర్స్.. అతడు చేసిన నేరమేంటీ?ఫ్రెడ్ క్రిస్టోఫర్, మరియా ఎడ్వినా.. దంపతులకు 1921 డిసెంబర్ 30న జన్మించాడు రోజర్స్. 1942 నాటికి హ్యూస్టన్ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందాడు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యునైటెడ్ స్టేట్స్ నేవీలో పైలట్‌గా ఉంటూనే.. నేవల్ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో గుఢచారిగానూ పనిచేశాడు. యుద్ధం తర్వాత తొమ్మిదేళ్ల పాటు షెల్ ఆయిల్‌కు భూకంప శాస్త్రవేత్త గా సేవలందించాడు. 1957లో ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే ఆ ఉద్యోగాన్ని వదిలేశాడు. 'రోజర్స్ ఏడు భాషలను అనర్గళంగా మాట్లాగలడు. చాలా తెలివైనవాడు. చమురు, బంగారం వెలికి తియ్యడంలో ప్రత్యేకమైన ప్రతిభ ఉంది అతడికి' అనేది అతడి సన్నిహితుల మాట. 1963 తర్వాత రోజర్స్ నిరుద్యోగిగానే ఉన్నాడు. హ్యూస్టన్ లోని మాంట్రోస్ పరిసరాల్లో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులతో కలిసి జీవించేవాడు. అయితే తెల్లవారకముందే వెళ్లి.. అర్ధరాత్రికి తిరిగి వచ్చే రోజర్స్ అక్కడే ఉంటున్నాడనే విషయం చుట్టుపక్కల వాళ్లక్కూడా పెద్దగా తెలియదు.

ఏళ్లు గడిచాయి.. : 1965, జూన్ 23న ఫ్రెడ్ మేనల్లుడు మార్విన్.. ఆందోళనగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లాడు. గత కొన్ని రోజులుగా తన అత్తా, మామ(ఫ్రెడ్, మరియా)ల నుంచి ఎలాంటి సమాచారం లేదని, ఫోన్ చేస్తే ఎత్తడం లేదని, ఇంటికి వెళ్తే తాళాలు వేసి ఉన్నాయని.. అసలే ముసలివాళ్లు.. ఏదైనా ప్రమాదంలో ఉన్నారేమోనని అనుమానంగా ఉందని, తక్షణమే వెతకాలని కోరాడు.దాంతో హ్యూస్టన్ పోలీసులు రంగంలోని దిగారు. మార్విన్‌ని తీసుకుని మాంట్రోస్ పరిసరాల్లో ఉన్న ఫ్రెడ్ ఇంటికి బయలుదేరారు సోదా చెయ్యడానికి. తలుపుమూసి ఉండటం చూసి.. బలవంతంగా తెరిచారు. తలుపు తీస్తే లోపలంతా సాధారణంగా ఉంది. ఎక్కడా ఏ అలికిడీ లేదు.



డైనింగ్ టేబుల్ మీద ఏవో వంటకాలు కనిపించాయి. చుట్టూ చూశారు పోలీసులు. ఒక్కొక్కరూ ఒక్కో గది వెతికారు. ఎక్కడా ఏమీ అసాధరణమైనవి కంటపడలేదు.మనుషులూ కనిపించలేదు. అందులో ఒక పోలీస్ ఆఫీసర్‌కి ఓ అనుమానం వచ్చింది. 'ఈ ఇంట్లో ఎన్నిరోజులుగా మనుషులు ఉండటం లేదు? రోజువారి అసవరాల కోసం ఏమైనా తెచ్చి పెట్టుకుంటున్నారా లేదా?' అనుకుంటూ ఫ్రిజ్ ఓపెన్ చేసి చూశాడు. ఫ్రిజ్ నిండా శుభ్రంగా కడిగిపెట్టిన మాంసం కనిపించింది. అడివి దున్న మాంసం కాబోలు అనుకుని తలుపు వెయ్యబోతుంటే.. కింద ఉండే ట్రాన్స్‌పరెంట్ కూరగాయల టబ్‌లో రెండు మనిషి తలలు కనిపించాయి. అవి ఎవరివో కాదు.. ఫ్రెడ్, మరియాలవే.

ఫ్రిజ్ డోర్ తీసిన ఆఫీసర్ నుంచి ఒక గావుకేక వినిపించింది. మిగిలిన వాళ్లు అతడి దగ్గరకు పరుగుతీశారు. అక్కడ పరిస్థితి చూసి గజగజా వణికారు. టాయిలెట్ ఫ్లష్ దగ్గర.. ఆ దంపతుల అవయవాలు తొలగించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. అవశేషాలు దొరికాయి. రోజర్స్ గదిలో రక్తంతో తడిసిన రంపాన్ని బయటికి తీశారు. అయితే ఆ రోజు నుంచి రోజర్స్ కనిపించలేదు. అసలు ఎక్కడున్నాడో ఈ ప్రపంచానికి తెలియలేదు. నేరం చేసింది ఎవరు? కన్నకొడుకే తల్లిదండ్రులను ఇంత కిరాతకంగా కడతేర్చాడా? అనే వార్తలు యావత్ అమెరికా వ్యాపించాయి. అంతకు రెండు రోజుల ముందే ఫ్రెడ్ దంపతులు హత్యకు గురైనట్లు రిపోర్ట్‌లు వచ్చాయి. రెండు రోజుల ముందంటే జూన్ 20న ఈ ఘోరం జరిగింది. అంటే ఆ రోజు ఫాదర్స్ డే కావడంతో ఈ వార్త మరింత సంచలనం అయ్యింది.శవపరీక్షల్లో ఫ్రెడ్(81), మారియా(72)లని తలపై సుత్తితో కొట్టి చంపినట్లు తేలింది. చనిపోయిన తర్వాతే ఫ్రెడ్ కాళ్లు, జననాంగాలు తొలగించారని, మారియా శరీరానికి నిప్పు పెట్టి, మిగిలింది ఫ్రిజ్‌లో దాచిపెట్టారని వెల్లడైంది. అయితే రోజర్స్.. సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజన్సీ(సి.ఐ.ఏ)కి సంబంధించిన ఏజెంట్ అని.. మెక్సికో నగరంలో 'లీ హార్వే ఓస్వాల్డ్'గా చలామణీ అయ్యాడని.. చార్ల్స్ హారెల్సన్, ప్రెసిడెంట్ జాన్ ఎఫ్. కెన్నెడీల హత్యల్లో నిందితుడని, అతడి రహస్యాలు తెలుసుకున్నందుకే తల్లిదండ్రులను చంపేశాడని.. కథలు కథలుగా రాశారు కొందరు ఔత్సాహిక రచయితలు. అయితే ఈ వాదనను పలువురు విచారణాధికారులు కొట్టిపారేశారు.రోజర్స్ కోసం గాలింపు చర్యలు ఎంత ముమ్మరం చేసినా ఫలితం లేకపోయింది. చివరికి 1975లో ఈ కేసు విచారిస్తున్న న్యాయమూర్తి.. చట్టప్రకారం రోజర్స్ చనిపోయాడని ప్రకటించడంతో ఈ కేసు అధికారికంగా ముగిసింది. కోల్డ్ కేసుల సరసన చేరిపోయింది. ఫోరెన్సిక్ అకౌంటెంట్ హ్యూస్టన్, అతడి భార్య మార్తా ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడించారు. రోజర్స్ తల్లిదండ్రులను హత్య చేసిన తరవాత తను కూడా హొండురాస్ అనే ప్రాంతంలో హత్యకు గురయ్యాడని, సీ.ఐ.ఏ సిబ్బందితో అతడికి సన్నిహిత సంబంధాలు ఉండేవని నిర్ధారించారు. మరోవైపు ఫ్రెడ్ దగ్గర పని చేసే తోటమాలి మాటల ప్రకారం.. రోజర్స్ ఎప్పుడూ తల్లిదండ్రులను ఏడిపిస్తూనే ఉండేవాడని, దుర్భాషలాడి బాధపెట్టేవాడని.. జూదం, దొంగతనం అంటూ చట్టవిరుద్ధమైన పనులకు తెగబడేవాడని, చాలా సార్లు ఫ్రెడ్ దగ్గర డబ్బులు దొంగలించాడని చెప్పాడు. అంతేకాదు రోజర్స్ ముందే ప్లాన్ చేసుకుని తల్లిదండ్రుల్ని చంపి ఉంటాడని, ఎవరో నమ్మకమైన స్నేహితుల సాయంతోనే దొరక్కుండా తప్పించుకోగలిగాడని, చివరికి హొండురాస్‌లో మైనర్ల వేతనాల వివాదంలో హత్యకు గురయ్యి ఉంటాడని అభిప్రాయపడ్డాడు. ఇదే కథనాన్ని బేస్ చేసుకుని 'ది ఐస్ బాక్స్ మర్డర్స్' అనే పుస్తకం కూడా వచ్చింది. అయితే అన్ని అనుమానాలు, అంచనాలే కానీ అసలు ఏం జరిగిందో చెప్పేవాళ్లు లేకపోవడంతో ఈ కేసు నేటికీ మిస్టరీగానే మిగిలిపోయింది.

## పసిబిడ్డకు సీసాతో పాలు పడుతున్నారా?

సాధ్యమైనంత వరకు బిడ్డకు తల్లిపాలే పట్టాలి. నిజానికి అవే చాలా మంచివి. అయితే తల్లికి పాలు పడని సందర్భాల్లో మాత్రం పోత పాలు ఇవ్వవచ్చు. ఇవి రెండు రకాలుగా ఉంటాయి.

పాడి పశువుల పాలు : ఆవు, గేదె, మేక వంటి పాడి పశువుల పాలు ఇవ్వవచ్చు.

డబ్బా పాలు : పిల్లల కోసం ఉద్దేశించి అమ్మే పాల పౌడర్‌ను ఉపయోగించి కలిసి ఇచ్చేవి. పాడి పశువుల పాలైనా లేదా డబ్బాపాలైనా సీసా సహాయంతో ఇస్తారు. ఇలా సీసాతో పాలు పట్టాల్సివచ్చినప్పుడు పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలివి...

ముందుగా సీసాను, పాల పీకను సబ్బు నీళ్లతో శుభ్రంగా కడగాలి.

పాల సీసాను పదినిమిషాల పాటు మరిగే నీళ్లలో ఉంచాలి. అలాగే పాల పీకను కనీసం రెండు నిమిషాల పాటు వెడి నీళ్లలో మరగనివ్వాలి.

బిడ్డకు పాలు పట్టే సమయంలో సరైన విధంగా పట్టాలి.

అంటే బిడ్డను ఒళ్లో పడుకోబెట్టి పాలు ఇవ్వాలి. అలాగే.. పాలు పట్టాక బిడ్డను వెంటనే పడుకోబెట్టకూడదు.

పాలు పట్టగానే బిడ్డను మొదట భుజంపై వేసుకుని నెమ్మదిగా తట్టాలి. ఇలా తేన్పు వచ్చే వరకు తట్టాలి.

సీసాలో పాలు తాగించే సమయంలో ఒకసారి తాగాక మిగిలిన పాలను తప్పక పారబోయాలి.

బిడ్డ నిద్రపోయే సమయంలో పాలు తాగించకూడదు.

## ఇదే అతి పె..ద్ద.. గోల్డ్ మైనింగ్!
### ఏటా లక్షల కిలోల బంగారం తవ్వుతారట..

నెవాడా గోల్డ్ మైనింగ్: బంగారానికి పసిడి, సువర్ణం, సురభి, కాంచనం, హిరణ్యం.. వంటి అనేక పేర్లున్నాయి. ఏ పేరుతో పిలిచినా పుత్తడి లోహం మాత్రం చాలా విలువైనది. అంత విలువైన బంగారంతో తయారుచేసిన కనకాభరణాలంటే మోజు పడనివారంటూ ఉండరేమో! బంగారం ఆకర్షణీయంగా ఉండటమేకాకుండా విలువకూడా అదే స్థాయిలో ఉం టుంది. ఇక మనదేశంలో ఐతే బంగారాన్నిఏకంగా ఆస్తిగా భావి స్తారు. ఇంత విలువైన బంగారం గనుల నుంచి లభ్యమౌతుందనే విషయం అందరికీ తెలిసిందే. ఐతే ప్రపంచంలోనే అత్యధికం బంగారం ఏక్కడ లభ్యమౌతుంది? అక్కడ ఎంత బంగారం వెలికితీస్తున్నారో? దాని విలువ ఎంతుంటుందో?.. ఎప్పుడైనా ఆలోచించారా! ఆ విశేషాలు మీ కోసం..



అతిపెద్ద గోల్డ్ మైన్.. ప్రపంచదేశాలకు ఎగుమతి..ప్రపంచవ్యాప్తంగా ఎన్నో గనుల నుంచి బంగారం లభ్యమవుతున్నా.. అత్యధిక బంగారాన్ని మాత్రం నెవాడా బంగారం గని నుంచే లభ్యమవుతుంది. ఎందుకంటే ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ మైన్. అమెరికాలోని నెవాడా సిటీలో ఈ బంగారం గని ఉంది. ఈ బంగారం గని సంవత్సరానికి లక్షల కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇక్కడి నుంచి బంగారం ఎగుమతి అవుతుంది. అంటే ఈ బంగారం గని ద్వారా ఏటా ఎన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుందో అంచనా వేయండి.ఇప్పటివరకు ఎంత బంగారం తవ్వారంటే..వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా ఆధారంగా 'స్టాటిస్టా' రూపొందించిన జాబితా ప్రకారం నెవాడా బంగారం గని నుంచి ప్రతీ ఏట 1 లక్ష 70 వేల కిలోల వరకు బంగారం తవ్వబడుతుంది. దాదాపుగా ఆరు వందల కోట్ల రూపాయల విలువైన బంగారం ఎగుమతి అవుతుందట. 1835 నుండి 2017 వరకు నెవాడా దాదాపుగా 20,59,31,000 ట్రాయ్ ఔన్సుల బంగారాన్ని ఉత్పత్తి చేసిందని ఆ నివేదిక వెల్లడించింది. ఇంకో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. మొత్తం ప్రపంచ జనాభాలో 5 శాతం ఇక్కడే ఉన్నారని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. ఏదిఏమైనా పసుపు రంగులో మెరిసిపోయే బంగారం చూడటానికే కాదు... దాని విశేషాలు వినడానికి కూడా చాలా గమ్మత్తుగా ఉ?న్నాయి కదా!!



# పత్తిలో లాభదాయకంగా అంతర పంటల సాగు

3 ఎకరాల్లో పత్తి సాళ్ల మధ్య కంది, పెసర, వేరుశనగ, మిరప, ఉల్లితో పాటు కూరగాయల ప్రకృతి సాగు

30 క్వింటాళ్ల పత్తితోపాటు 4 క్వింటాళ్ల పెసలు, 4 క్వింటాళ్ల కందులు, 1 క్వింటా వేరుశనగ, కూరగాయల దిగుబడి

మూడెకరాలకు పెట్టుబడి రూ. 50 వేలు, నికరాదాయం రూ. 2.6 లక్షలు సన్నకారు రైతు మహేశ్వరరెడ్డి విజయగాథ

తోటి రైతులు రసాయనాలు వాడి కేవలం పత్తిని ఎకరానికి 8 క్వింటాళ్లు పండిస్తుంటే.. వీరంరెడ్డి మహేశ్వరరెడ్డి (43) అనే రైతు ప్రకృతి వ్యవసాయంలో 10 క్వింటాళ్ల పత్తితో పాటు అదనంగా కూరగాయలు, పప్పుధాన్యాలను సాగు చేస్తూ అధిక దిగుబడి, అధిక నికరాదాయం పొందటంతోపాటు తెలివిగా భూసారాన్ని కూడా పెంచుకుంటున్నారు. కర్నూలు జిల్లా గూడూరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన ఆయన పదో తరగతి తర్వాత వ్యవసాయాన్ని వృత్తిగా చేపట్టారు. తమ మూడెకరాల వర్షాధార రేగడి భూమిలో రసాయనిక వ్యవసాయానికి స్వస్తి చెప్పి, ఐదేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ విశేషంగా రాణిస్తున్నారు. మహేశ్వరరెడ్డి పొలం ప్రకృతి వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంగా మారిపోయింది. తరచూ 'పొలంబడి' నిర్వహిస్తున్నారు. మొదట ఏడాది ఒక ఎకరంలో పత్తితోపాటు జొన్న, శనగ అంతర పంటలుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేశారు. ఈ ఏడాది 3 ఎకరాల భూమిలో 8 బీటీ పత్తి సాళ్లకు 1 కంది సాలు వేశారు. సాళ్ల మధ్య 3.5 అడుగుల దూరం ఉంటుంది. అంతర పంటలుగా వేరుశనగ, కంది,పెసర, మిరప, ఉల్లి, సొర. బీర, బెండ. గోంగూర, పాలకూర, చుక్కకూర సాగు చేశారు. పెంచుకుంటున్న నాటు ఆవు పేడ, మూత్రంతో ద్రవ, ఘన జీవామృతాలను, కషాయాలను తయారు చేసుకొని వాడుతున్నారు. పత్తి ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటా పత్తి రూ. 8 వేలకు గ్రామంలోనే అమ్ముతున్నారు. పత్తి ద్వారా రూ. 2.40 లక్షల వరకు ఆదాయం వస్తోంది. 4 క్వింటాళ్ల పెసర దిగుబడి వచ్చింది. క్వింటా రూ. 8 వేల చొప్పున రూ. 32 వేలకు అమ్మారు. కంది కాపును బట్టి నాలుగు క్వింటాళ్ల కందులు అవుతాయని, రూ. 25 వేల వరకు ఆదాయం రావచ్చని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగ, మిరప కాయలు, కూరగాయలు, ఆకుకూరల ద్వారా మరో రూ.10 వేల వరకు ఆదాయం వచ్చింది. మహేశ్వరరెడ్డితో పాటు తల్లి, భార్య కూడా రోజూ పని చేస్తారు. పత్తి తీతకు తప్ప కూలీలను పిలవరు. మూడు ఎకరాలకు కలిపి రూ. 50 వేల వరకు పెట్టుబడి అయ్యింది. రూ. 3.10 లక్షల ఆదాయంలో రూ. 2.60 లక్షల నికరాదాయం పొందటం విశేషం. సాధారణంగా పత్తి పంట పూర్తి అయిన తర్వాత కట్టెను కాల్చివేస్తారు. మహేశ్వరరెడ్డి ట్రాక్టర్‌కు అమర్చిన యంత్రం ద్వారా పత్తి కట్టెను 2 అంగుళాల ముక్కలుగా చేసి నేలపై ఆచ్ఛాదనగా వేస్తున్నారు. ఆ తర్వాత దుక్కి చేసినప్పుడు అవి భూమిలో కలిసి కుళ్లి పొలానికి సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతున్నాయి. ప్రతి ఏటా ఎకరాకు 400 కిలోల ఘన జీవామృతం వినియోగిస్తారు. 15 రోజులకోసారి ఎకరానికి 500 లీటర్ల ద్రవ జీవామృతం పోస్తున్నారు. పత్తి కట్టె, ఘన, ద్రవ జీవామృతాలే భూమిని సారవంతం చేస్తూ సిరులు కురిపిస్తున్నాయని మహేశ్వరరెడ్డి సంతోషంగా చెబుతున్నారు. పంటలకు చీడపీడలు, పురుగుల బెడదను తగ్గించుకునేందుకు ఖర్చు లేని సమగ్ర సస్య రక్షణ మార్గాలు అనుసరిస్తుండటం విశేషం. పసుపు, తెలుపు, నీలం జిగురు అట్టలు ఎకరాకు 10-15 వరకు వినియోగిస్తున్నారు. లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేశారు. పంగల కర్రలు పాతడం వల్ల వాటిపై పక్షులు వాలి పురుగులను తినేస్తున్నాయి. పొలం చుట్టూ మూడు వరుసలు ఎర పంటగా జొన్న వేశారు. అప్పుడప్పుడూ వేప గింజల కషాయలు, నీమాస్త్రం ఉపయోగిస్తుండటం వల్ల చీడపీడల బెడద లేకుండా పోయింది. పత్తి వంటి వాణిజ్య పంటను సైతం తక్కువ ఖర్చుతో సాగు చేస్తూ స్థిరంగా నికరాదాయం పెంచుకోవచ్చని నిరూపిస్తున్న మహేశ్వరరెడ్డి ఆదర్శ ప్రాయుడు. - జి.శ్రీనివాసులు, కర్నూలు (అగ్రికల్చర్)



**దిగుబడితోపాటు నికరాదాయమూ ఎక్కువే!**

ప్రకృతి వ్యవసాయం మొదటి రెండేళ్లు దిగుబడి అంతంత మాత్రంగానే ఉన్నా తర్వాత మెరుగైంది. పత్తిలో అంతర పంటలు చాలా రకాలు వేస్తున్నాం. కుటుంబం అంతా పని చేస్తాం. కూరగాయలు, పప్పులు కూడా పండించుకొని తింటున్నాం. గత ఏడాది కాలం కలసి వచ్చి ఎకరానికి 14 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావటంతో జూలైలో విత్తటం వల్ల పత్తి ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అయితే, ఈ ఏడాది పత్తి ధర బాగుండటం వల్ల ఆదాయం బాగుంది.కెమికల్ వాడనందున పెసరకు మంచి రేటు వచ్చింది. మూడెకరాలకు రూ. 2.60 లక్షల వరకు నికరాదాయం వచ్చింది. భూసారం పెరిగింది. మట్టి మెత్తబడింది. కొద్ది పాటి వర్షం పడినా చాలా రోజుల పాటు బెట్టకు రాకుండా తేమ నిలుస్తోంది. రసాయనాలు వాడే మిగతా రైతులు ఒక్క పత్తి పంటే వేస్తారు. వారికి ఖర్చు నా కన్నా రూ.5-6 వేలు ఎక్కువే అయ్యింది. ఎకరాకు 8 క్వింటాళ్ల పత్తి పండింది. ప్రకృతి వ్యవసాయం నా కుటుంబానికి ఎంతో సంతోషాన్నిస్తోంది. వి.మహేశ్వరరెడ్డి (99488 43247), పెంచికలపాడు, గూడూరు మం., కర్నూలు జిల్లా

**ఎఫ్.పి.ఓ.ల ఆదాయ మార్గాలపై ఆన్‌లైన్ శిక్షణ**

రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్.పి.ఓ.ల) పుస్తక నిర్వహణ, ఆదాయ మార్గాలపై ఎఫ్.పి.ఓ.ల నిర్వాహకులకు సికింద్రాబాద్‌కు చెందిన వాటర్ లైవ్‌లీహుడ్ ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనుంది. 2022 జనవరి 28, 29 తేదీల్లో ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న ఈ శిక్షణ పొందగోరే వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఫీజు, తదితర వివరాలకు.. ఫోన్: 93988 81341, వాట్సప్: 99124 22572.

**18న పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ**

పుట్టగొడుగుల పెంపకంపై ఈ నెల 18 (శనివారం) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట దగ్గర గల నాగరత్నం నాయుడు వ్యవసాయ క్షేత్రంలో రైతునేస్తం ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనుంది. రాజమండ్రికి చెందిన ప్రముఖ పుట్టగొడుగుల రైతు కొప్పుల శ్రీలక్ష్మి శిక్షణ ఇస్తారు. ముందుగా పేర్లు నమోదు చేయించుకోవాలి. ఫీజు, రిజిస్ట్రేషన్ తదితర వివరాలకు 98493 12629, 70939 73999.

## చీమల రక్తం అందుకే ఎర్రగా ఉండదట..!

చురుక్ మని కుట్టి పుసుక్కున జారుకునే చీమలను... ఒక్కోసారి దొరకపుచ్చుకుని కసితీర నలిపి అవతలేస్తాం కూడా!! కానీ మనుషుల రక్తం తాగే చీమల్లో కూడా రక్తం ఉంటుందా? ఒకవేళ ఉంటే ఏ రంగులో ఉంటుంది? ఇలాంటి అనుమానాలు ఎప్పుడైనా వచ్చాయా? మీ ప్రశ్నలకు సమాధానాలు ఇవిగో..చీమల్లో రక్తం ఉంటుంది. ఐతే అది ఎరుపు రంగులోకాకుండా పసుపు పచ్చరంగులో ఉంటుంది. దీనిని హేమోలింఫ్ అని అంటారు. మిడతలు, నత్తల వంటి వర్టిబ్రేట్స్ (వెన్నెముక ఉండే జంతువులు - సకశేరుకాలు)లో ఈ విధమైన రక్తం ఉంటుంది. ఈ ద్రవంలో ఎర్ర రక్తకణాలు లేకపోవటం వల్ల తెల్లగా కనిపిస్తుంది. చీమలు వంటి ఇతర కీటకాల్లో అమైనో యాసిడ్స్ అధికంగా ఉండటమే అందుకు కారణమట.వీటి రక్త ప్రసరణ వ్యవస్థ కూడా భిన్నంగా ఉంటుంది. మనుషుల్లో రక్తం సిరలు, ధమనుల్లో ప్రవహిస్తుంది. ఐతే కీటకాల్లో మాత్రం ధమనులు ఉండవు కానీ శరీరమంతా స్వేచ్ఛగా ఏ దిశలోనైనా రక్తం ప్రవహిస్తుంది. అందువల్లనే చీమలు ఎటువంటి వాతావరణంలోనైనా సులభంగా జీవించగలవు. ఎర్ర రక్త కణాల్లో హిమోగ్లోబిన్ ఉన్నట్లే, హిమోలింఫ్ లోపల హిమోసైనిన్ ఉంటుంది.రక్తం - హిమోలింఫ్ మధ్య గుమనించదగిన ముఖ్యమైన వ్యత్యాసం ఏమిటంటే.. మనుషుల్లోనైతే రక్తం ద్వారా ఆక్సిజన్ శరీరం అంతటా వ్యాపిస్తుంది. కీటకాల్లో ఉండే హేమోలింఫ్ ఆక్సిజన్‌ను శరీరం అంతటా వ్యాపింపచేయదు. వీటి శరీరాలకు స్పిరాకిల్స్ అని పిలువబడే చిన్న చిన్న రంధ్రాల ద్వారా శ్వాస తీసుకుంటాయి. ఈ రంధ్రాలు ఎర్ర రక్త కణాలతో పనిలేకుండా నేరుగా క్రిమి అవయవాలకు ఆక్సిజన్ చేరవేస్తుంటాయి.



## తక్కువ ప్యాకేజీ.. జమ్మూ కశ్మీర్ వెళ్లొస్తారా..?

**హైదరాబాద్:** పర్యాటకులకు స్వర్గధామమైన జమ్మూ కశ్మీర్ తిరిగి ద్వారాలు తెరుచుకుందని, కోవిడ్ అనంతరం అన్ని పర్యాటకుల ప్యాకేజీలను పునరుద్ధరించినట్లు జమ్మూ కశ్మీర్ పర్యాటక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అన్సునల్ హఖ్ చిస్తి తెలిపారు. పర్యాటక రంగంపై ఆధారపడిన జమ్మూ కశ్మీర్ 95 శాతం కోవిడ్ వ్యాక్సినేషన్ పూర్తయిందని, కోవిడ్ అనంతరం పునరుద్ధరించిన ప్యాకేజీల్లో ఇప్పటి వరకు పర్యాటకులు సందర్శించలేకపోయిన అనేక ప్రాంతాలు ఉన్నాయని ఆయన తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజౌరి, జమ్మూ టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ సీఈవో వివేక్ పూరీతో కలిసి పాల్గొన్నారు.రానున్న మూడు నెలల్లో 75 వేడుకలను జమ్మూ కశ్మీర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పర్యాటకులకు భద్రత, రక్షణ ఉంటుందని, భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా పర్యటించవచ్చని చెప్పారు. తెలుగు సినిమా షూటింగ్‌ల కోసం జమ్మూ, కశ్మీర్, లేహ్, లద్దాక్ తదితర ప్రాంతాల్లో అద్భుతమైన పర్యాటక స్థలాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం తగ్గింపు ధరలతో ప్యాకేజీలను అందజేస్తోందన్నారు. సాజిద్ కిర్మాని, వాల్మీకి హరికృష్ణ పాల్గొన్నారు.



## ద్రాక్షపండ్ల ప్యాక్ వేసుకుంటున్నారా...
### వీటిలోని ఆంథోసైయనిన్ వల్ల..



ప్రస్తుతం మార్కెట్లో పుష్కలంగా దొరుకుతున్న ద్రాక్షపండ్లలో విటమిన్ ఎ, సి, బీ 6, ఫోలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ చర్మానికి పోషణ అందించేవి. గ్రేప్స్‌ను ఆహారంగా లేదా ఫేస్ ప్యాక్ రూపంలో తీసుకోవడం వల్ల చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి.
వీటిలోని ఆంథోసైయనిన్(నీటిలో కరిగే కలర్ పిగ్మెంట్), యాంటీ ఆక్సిడెంట్‌లు ముఖం మీద మొటిమలు, వాటి తాలుకూ మచ్చలను తొగిస్తాయి. యాంటీ ఏజింగ్ మూలకంగా కూడా గ్రేప్స్ బాగా పనిచేస్తాయి. ఇన్ని పోషకాలు ఉన్న ద్రాక్షతో ఇంట్లోనే సులభంగా ఫేస్‌ప్యాక్‌లు ఎలా తయారు చేసుకోవచ్చో చూద్దాం....
చిన్న టొమాటో తీసుకుని ముక్కలుగా తరగాలి. ఈ ముక్కలకు ఆరు ద్రాక్షపండ్లను జోడించి మెత్తని పేస్టులా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదవులు, కళ్లకు అంటకుండా ముఖానికి, మెడకు అప్లై చేసి ఇరవై నిమిషాలపాటు ఆరనివ్వాలి. తరువాత చల్లని నీటితో కడిగేయాలి.
ఆయిలీ స్కిన్..
జిడ్డుతత్వం ఉన్న చర్మానికి కూడా గ్రేప్స్ ప్యాక్ బాగా పనిచేస్తుంది. ఈ ప్యాక్ వేసుకుంటే అధికంగా ఉన్న జిడ్డుపోతుంది.
పది నల్ల ద్రాక్షపండ్లను పేస్టులా చేసుకోవాలి.
ఈ పేస్టులో టేబుల్ స్పూను ముల్తాని మట్టి, టీస్పూను రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి.
ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి అరగంటపాటు ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి.
పొడి చర్మానికి..
మూడు స్ట్రాబెర్రీలు, ఐదు ద్రాక్షపండ్లను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని దూదితో తీసుకుని ముఖానికి రాసుకోవాలి. ఇరవై నిమిషాల తరువాత కడిగేయాలి. ఈ ప్యాక్ ముఖచర్మానికి ఇన్‌స్టంట్ మాయిశ్చర్‌ని అందించడంతోపాటు మృదువుగా మారుస్తుంది.
చర్మతత్వాన్ని బట్టి వీటిలో ఏ ప్యాక్‌ను అయినా వారానికి రెండుసార్లు అప్లై చేయడం వల్ల మంచి ఫలితం వస్తుంది.

## సోషల్ మీడియాతో భోజనం బంద్..

నిన్న మొన్నటి వరకు మనపై టీవీల్లో వచ్చే ప్రకటనలు ప్రభావం చూపించేవి. ఇప్పుడు వాటి స్థానాన్ని సోషల్ మీడియా భర్తీ చేస్తున్నది. సోషల్ మీడియా కారణంగా భోజనం మానేసి స్నాక్స్‌కు జనం జైకొడుతున్నారు. కొత్తకొత్త స్నాక్స్ కోసం వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై వెదుకుతున్నారు. కొత్తగా కనిపించే టిఫిన్లు, స్నాక్‌లను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి ఆరగిస్తూ ఆనందపడుతున్నారు. ఇలాంటి వారి సంఖ్య మన దేశంలో 81 శాతం వరకు ఉండటం విశేషం. స్టేట్ ఆఫ్ స్నాకింగ్ పేరుతో మోండెలెజ్ ఇంటర్నేషనల్, ది హారిస్ పోల్ సంయుక్తంగా అధ్యయనం చేపట్టాయి. భారతదేశంలో ప్రతి 10 మందిలో 8 మంది రోజుకు ఒకసారి స్నాక్స్ తినడానికి ఇష్టపడతారని వీరి అధ్యయనంలో తేలింది. చాలా మంది సాయంత్రం పూట స్నాక్స్ తింటారు. కరోనా మహమ్మారి కూడా ఈ అభిరుచిని పెంచింది. 83 శాతం భారతీయులు గత మూడేండ్లలో వివిధ కొత్త రకాల స్నాక్స్ తినడం ప్రారంభించిన విషయం వీరి అధ్యయనంలో వెల్లడైంది. అలాగే, 92 శాతం మంది భారతీయులు సోషల్ మీడియాలో ఫుడ్ కంటెంట్‌ను చూడటానికి ఇష్టపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రేటు 62 శాతంగా ఉన్నది.
గత ఏడాది సోషల్ మీడియా స్ఫూర్తితో 77 శాతం మంది కనీసం ఒక కొత్త చిరుతిండిని తినేందుకు ప్రయత్నించారంట. ప్రపంచవ్యాప్తంగా ఈ రేటు 55 శాతంగా ఉన్నది.
కాగా, 80 శాతం మంది స్నాక్స్ తినడం తమ సామాజిక ఆరోగ్యానికి మంచిదని నమ్ముతారు. అంటే వీరు ఆహారం ద్వారా ఇతరులతో మంచి సంబంధాలను ఏర్పరచుకోగలుగుతున్నారు.
దేశంలో ఈ-కామర్స్ విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజల్లో కూడా చిరుతిళ్లు తినే అలవాటు పెరుగుతున్నదని మాండెలెజ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ విశ్వనాథన్ తెలిపారు. అయితే, ఇదే సమయంలో చిరుతిళ్లను రెగ్యులర్‌గా తినడం వల్ల ఊబకాయం వస్తుందనేది మరిచిపోవద్దు. అలాగే, ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాల వల్ల కూడా దీర్ఘకాలంలో మన ఆరోగ్యానికి హానికరం అని గుర్తించాలి. చిరుతిళ్లతో కడుపు నింపుకుంటూ ప్రజలు ఇంటి భోజనం మానేస్తున్నారు. ఫలితంగా శరీరానికి కావాల్సిన పోషకాల కొరత ఏర్పడి అనారోగ్య సమస్యలు బయటపడతాయి.

# హెల్దీ లివర్ కోసం..ఈ జాగ్రత్తలు తీసుకుందాం!

ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కేన్సర్లలో లివర్ కేన్సర్ కూడా ఒకటి. ప్రతీ ఏడాది 8 లక్షలమంది లివర్ కేన్సర్‌తో బాధపడుతున్నారు. 7 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అన్నట్టు కాలేయాన్ని కాపాడుకునేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి? ఆ వివరాలు మీకోసం..
ప్రపంచంలో కాలేయ వ్యాధిగ్రస్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సైతం హెచ్చరించిన నేపథ్యంలో మన శరీరంలోని కీలక అవయవమైన లివర్ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని వడపోయడమే లివర్ చేసే పని. అంతేకాకుండా ఆహారం ద్వారా వచ్చే రసాయనాలు, వాటిలోని విషతుల్యాలను సైతం కాలేయం తొలగిస్తుంది. ముఖ్యంగా శరీరంలో ఏర్పడే ఇన్ఫెక్షన్లు, కొవ్వులు, రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా బకాలేయం నియంత్రిస్తుంది. మన జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే కాలేయమే కీలకం.
వాస్తవానికి కాలేయం సమస్యను గుర్తించడం అంత సులభం కాదు. చాలావరకు 90 శాతం కాలేయం దెబ్బతినేంతవరకు వ్యాధి లక్షణాలు





బయటపడవు. అందుకే జీర్ణ వ్యవస్థలో ఎలాంటి మార్పులు కనిపించినా అప్రమత్తం కావాలి. ముఖ్యంగా కాలేయంలో ఏదైనా సమస్య వస్తే కణజాలాల్లో ఫైబ్రయోస్ స్కార్స్ వల్ల కాళ్లల్లో వాపులు వస్తాయి. దీన్నే లివర్ ఫైబ్రోసిస్ అంటారు. పచ్చ కామెర్ల వ్యాధికి గురైనపుడు చర్మం, గోళ్లు పసుపు పచ్చవర్ణంలోకి మారతాయి. కళ్ళు లేత పసుపు రంగులోకి మారినట్లైతే కామెర్లుగా అనుమానించి, వెంటనే డాక్టర్‌ను సంప్రదించి తగిన వైద్యం పొందాలి.
ముఖ్యంగా కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ సోడా, ఇతర కార్బోనేటేడ్ పానీయాలకు దూరంగా ఉండాలి. లేదంటే తీవ్రమైన కాలేయ సమస్యలు, ఊబకాయం, ఫ్యాటీ లివర్ లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. చివరకు ఇది కేన్సర్‌గా మారే ప్రమాదం ఉంది. అందుకే ఆహార విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి.

కొవ్వు పదార్థాలు, నూనెలో బాగా వేయించిన పదార్థాలు మితంగా వాడటం మంచిది. మళ్లీ మళ్లీ అదే నూనెలో వేయించిన పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. మితిమీరిన ఉప్పు, చక్కెరవాడకం కూడా ప్రమాదకరం. వీటిన్నింటికంటే లివర్ ఆరోగ్య దెబ్బతీసేవాటిల్లో కీలకమైనది మద్యం, ధూమపానం అనేది గుర్తించి వాటికి దూరంగా ఉంటే మంచిది.
అలాగే తాజాగా ఆకుకూరలు, కూరగాయలతోపాటు శరీరానికి మేలు చేసే మంచి కొవ్వులను తీసుకోవాలి. విటమిన్ సీ కాలేయ వద్ద కొవ్వును నియంత్రిస్తుంది. కనుక విటమిన్ సీ ఎక్కువగా లభించే ఉసిరి, సల్ఫర్ అధికంగా ఉండే వెల్లులి పాయలు , సహజ వాధి నివారిణి పసుపు ఆహారంలో చేర్చుకోవాలి. గ్రీన్ టీ, ఆపిల్ పండ్లు సైతం కాలేయానికి మేలు చేస్తాయి. అలాగే కొంచెం ఖరీదైనవే అయినప్పటికీ వాల్ నట్స్, ఆలీవ్ ఆయిల్, అవకాడో కాలేయాన్ని శుభ్రం చేస్తాయి. వీటిన్నింటికి తోడు తగినంత నీరు తీసుకోవడం చాలా ముఖ్యం. ఒకవేళ ఏదైనా సమస్య వస్తే ఆందోళన చెందకుండా వైద్యుల సలహా తీసుకోవడం, సమయానికి మందులు తీసుకోవడం ఉత్తమం. ఏది ఏమైనా మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనేది గుర్తించాలి.




## మంచి మాట.. నేను ఎవరు?



ప్రతి ఒక్కరూ నేను నేను అంటుంటారు. అసలు ఈ నేను ఎవరు?
నేనులు ఎన్ని ఉన్నాయి. ఈ నేను లు అన్నీ ఒకటేనా?
ఇల్లు నాది అన్నాం.. నేను ఇల్లా..? కాదు గదా..!
నా వాహనం, నా భూమి, నా కుటుంబం, నా పిల్లలు, నా భార్య అన్నాం.. మరి ఇవన్నీ నేను కాదు గదా..!
అలాగే నా శరీరం అన్నప్పుడు శరీరం నేనెలా అవుతాను..?
నా మనస్సు అన్నప్పుడు నేను మనస్సునెలా అవుతాను.. శరీరం కన్నా, మనస్సు కన్నా నేను వేరుగా ఉండి ఉండాలి గదా..!
ఎవరా నేను..?
నిజానికి అన్ని నేనులు కలిసి నేనైన నేనే నేను.
అదే ఆత్మ... అంటే నేను ఆత్మను అని తెలుసుకోవాలి.
ఈ హెూదాలు వారి వత్తిని చూపిస్తాయి. అది అంతవరకే ఉండాలి.
'అహంభావము' 'అహంకారం' అని రెండు రకాల పదాలు సాధారణంగా వాడుతూ వుంటాము. ఈ రెండూ ఒకే అర్థం కలిగినవి కావు. నేను కాని దాన్ని నేననుకోవడం అహంకారం..
ఇది నాది అనుకుంటే హక్కు ఉనట్టు, నాకు మటుకే సొంతం అనుకుంటే స్వార్థం ఉన్నట్టు, నేను చేయగలను అనుకుంటే ఆత్మ విశ్వాసం, నేనే చేస్తున్నాను నేను మటుకే చేయగలను అనుకుంటే అహంకారం, ఈ నేను అనేది దైవం చేతనే నడిచేది నడిపించేది కూడా ఆ శక్తే, అయితే ఆలోచనాశక్తి ని బుద్ధిని మానవునికే అప్పగించింది దైవం. ఎందుకంటే ఆ ఆలోచన విధానమే నీ స్థాయిని ఇహపర లోకాలలో నిర్ణయిస్తుంది.. నీ ఆలోచనా విధానంలో సత్యం న్యాయం ధర్మం ఉంటే నీ బుద్ధికి తగట్టు ఆ దైవం నీకు తోడు గా నడుస్తుంది, అదే బుద్ధి అహంకారంతో నిండిపోయి నేను రాక్షసుడిగా జీవిస్తానా, లేక మానవుని గానా లేక దేవుని గా జీవిస్తానా అనేది ఈ నేను అనే నేను నిర్ణయించుకోవాలి.
రాక్షసుడు, దేవుడు అనే వారు ఎక్కడో లేరు మన జీవన విధానం లోనే ఉన్నారు. మానవుడు తన స్థాయి తగ్గించుకుని జీవిస్తే అదే రాక్షసుడు. మానవుడు తన కంటే ఉన్నతమైన లక్ష్యాలతో జీవిస్తే అతనే భగవంతుడు. చివరికి మానవుడు మన జీవన విధానంలోనే ఉన్న దేవుని వదిలి ఎక్కడెక్కడో వెతుకుతున్నాడు ఈ జీవితం ఎన్నో జన్మల పుణ్యం జీవితం అంటే జీవించడానికే. జీవించడమే గొప్ప సాధన.
సరిగ్గా జీవిస్తే మానవత్వం వెల్లివిరుస్తుంది. గొప్పగా జీవిస్తే దివ్యత్వం కనిపిస్తుంది. జీవించడంలో ఉండే మాధుర్యాన్ని ముందుగా తెలుసుకోవాలి. జీవన సౌందర్యంలో ఉండే తాత్వికతను గుర్తించాలి. ఆటుపోట్లతో, హెచ్చు తగ్గులతో, సుఖ దుఃఖాలతో ఎలాంటి జీవితం వచ్చినా తలవంచుకుని అనుభవించాలి. నేల విడిచి సాము చేసినట్లు జీవితాన్ని గాలికి వదిలెయ్యకూడదు. జీవితంతో చక్కటి ప్రయాణం చేస్తే సాధన శిఖరాలకు చేరినట్లే. 'ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్లు పదిమంది జీవితాల్లో కాంతిని నింపాలి.
అంతకంటే మనిషికి సార్థకత లేదు' ఈ సత్యం తెలుసుకున్న మానవుడు చివరికి ఇలాంటి పనులకే పూనుకొంటాడు.. పూనుకోవాలి.
ఆధ్యాత్మిక జీవితం అనేటప్పటికి సాధనలమయం అనే భావన ఉంది. పుట్టుక నుంచి మరణం వరకు మంచి పనులే సాధన. ఏం చేస్తున్నామో ఎరుకతో చేస్తే అంతా అద్భుతమైన సాధన. లేకపోతే బతుకే అయోమయం.
జంతువు, పురుగు, పక్షి, పాము, చెట్టు... అన్నీ స్వార్థం లేక జీవిస్తున్నాయి. మరి మనమెందుకిలా?
నేను అనేది లేకుండా హాయిగా జీవించలేకపోతున్నాం..? బుద్ధి కలిగి ఉండటం మనిషికి వరం, శాపం కూడా.
చిన్న 'నేను' నుంచి పెద్ద 'నేను' వరకు సాగే అతిపెద్ద జీవనమే అత్యంత అద్భుతమైన సాధన. చిన్న నేను అర్జునుడు. పెద్ద నేను శ్రీ కష్ణుడు. అతి పెద్ద జీవనం కురుక్షేత్ర యుద్ధం. ఇది అర్థమైతే అదే అత్యంత అద్భుతమైన సాధన.
శ్రీరాముడు మనిషిగా జీవించి తన కర్తవ్యం నిర్వహించి, దేవుడిగా పేరు తెచ్చుకున్నాడు.
జీవితం అవకాశం ఇస్తుంది. దాన్ని సద్వినియోగ పరుచుకోవాలి.
కారణజన్ముడికైనా, సాదారణ జన్ముడికైనా బాధలు, కష్టాలు ఒకటే. విధిరాత మారదు. జీవితాన్ని భయపెట్టేవాడికి జీవితమే భయపడుతుంది. మనలో ఉండే అద్భుతమైన, అసాధారణమైన, అసామాన్యమైన గుణగణాలు చూసి లోకం మోకరిల్లుతుంది.
అసలు ఈ శరీరం నాదని, మనస్సు నాదని, బుద్ధి నాదని, ఎలా తెలుసుకుంటున్నాం? ఆత్మవల్లనే తెలుసుకుంటున్నాం. నాది అనే వస్తువుకు, నాకు మధ్య సంబంధం ఏమిటి? హక్కుదారుకు, వస్తువుకు మధ్య ఉండే సంబంధం. ఇది నా ఇల్లు అంటే నేను ఇల్లు కాదు. ఇంటి హక్కుదారును. నావి అంటే అవన్నీ నేను కాదు. వాటి హక్కుదారును మాత్రమే. మరి హక్కుదారైన నేనెవరిని..? ఈ నేను కాస్త నాది, నాకు అనే స్వార్థంతో ఉంది. హెూదాలతో కూడిన పేర్లన్నీ అహంకారంతో కూడుకున్నవే.
భువనగిరి కిషన్ యోగి

## గుండెలపై కుంపటిలా కోవిడ్ సమస్యలు.. వారికే ఎక్కువ ప్రమాదం?



కోవిడ్ సోకిన తర్వాత గుండె స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి సర్వీసులు ఉపయోగించుకోవాలని కోరుతున్న వైద్యులు
'నాకు తెలిసి 30,40 ఏళ్ల వయసు గల ఎనిమిది మంది ఇటీవల గుండె సమస్యతో చనిపోయారు. పోస్టు కోవిడ్‌లో భాగంగా 40 శాతం మందిలో గుండె సమస్యలను గుర్తించాం. అంతకు ముందు 50 ఏళ్లు పైబడిన వారి కి మాత్రమే ఈ సమస్యలు కనిపించేవి. ఇప్పుడు యువకుల్లోనూ కనిపిస్తున్నాయి.' జెమ్స్ ఆస్పత్రిలో కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎల్ కే విజయ్‌కుమార్ చెప్పిన మాటలివి. పోస్టు కోవిడ్ సమస్య ఎంత పెద్దదో ఆయన మాటలే చెబుతున్నాయి.
కోవిడ్ నుంచి కోలుకున్నాక గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం అత్యవసరమని ఆయన సూచిస్తున్నారు. కోవిడ్ వచ్చాక సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, పోస్టు కోవిడ్‌లో భాగంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోకపోవడం, సరైన పోషకాహారం, తగు వ్యాయామం, విశ్రాంతి తీసుకోకపోవడం, దినచర్యలో ఒత్తిడికి గురవ్వడంతో హృద్రోగ సమస్యలు ఎదురవుతున్నట్టుగా వైద్యులు స్పష్టం చేస్తున్నారు. కోవిడ్ వచ్చిన వారు తప్పనిసరిగా ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేసుకుంటే, మరణాల వరకు పరిస్థితులు వెళ్లవని కార్డియాలజిస్టులు ముక్తకంఠంతో చెబుతున్నారు.
గతంలో అలా.. ఇప్పుడు ఇలా..
గతంలో ఆస్పత్రులకు వచ్చే 70ఏళ్ల పైబడిన వారిలో 30 శాతం వరకు గుండె సమస్యలు వచ్చేవి. 60 ఏళ్లు దాటిన వారిలో 20 శాతం మంది బాధితులు ఉండేవారు. 50 ఏళ్లు దాటిన వారిలో ఈ సంఖ్య ఇదివరకు పది శాతమే. కానీ ఇప్పుడు 30 నుంచి 40ఏళ్ల వారికే గుండె సమస్యలొస్తున్నాయి. అకస్మాత్తుగా మరణాలు సంభవిస్తున్నాయి. జెమ్స్ ఆస్పత్రి ఇటీవల నిర్వహించిన 68 హెల్త్ క్యాంపుల ద్వారా గుర్తించిన 452 మందికి యాంజియో, 72 మందికి బైపాస్ సర్జరీలు చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.
ఆ రెండింటిపైనే..
కోవిడ్ వచ్చిన వారికి ప్రధానంగా రెండింటిపై ప్రభావం చూపుతోంది. ఒకటి ఊపిరితిత్తులపైనైతే, రెండోది గుండె పైన. కోవిడ్ వచ్చిన వారిలో 90శాతం మేరకు ఎంతోకొంత ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తాయి. దగ్గు, ఆయాసం తగ్గాక ఊపిరితిత్తుల సమస్య నుంచి బయటపడ్డామని తెలుస్తోంది. కానీ గుండె విషయంలో ఎప్పుడేం జరుగుతుందో అంచనా వేయలేకపోతున్నామని వైద్యులు తమ స్వీయ అనుభవాలు చెబుతున్నారు.
కోవిడ్ సోకిన వారిలో 40 శాతం వరకు ఎంతో కొంత గుండె సమస్యలు తలెత్తుతున్నాయి.
కొందరిలో హార్ట్ పంపింగ్ తగ్గిపోవడం, గుండె రిథమ్ ఎక్కువ, తక్కువ ఉండటం, హార్ట్ ఎటాక్, పెరాలసిస్ స్ట్రోక్, అకస్మిక మరణాలు సంభవిస్తున్నాయి.
కోవిడ్ వైరస్ ఆనవాళ్లు శరీరంలో మార్పులు తీసుకొస్తున్నాయి. సరైన ఆహారం, వ్యాయామం, సరిపడా విశ్రాంతి, మానసిక ప్రశాంతతో పాటు సమయానుకూల జాగ్రత్తలు తీసుకోకపోవడమే కారణమని వైద్య వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా 30 ఏళ్ల లోపు వారికి బీపీ, షుగర్ సమస్యలు ఉండవు. కానీ కోవిడ్ వచ్చాక ఇదే వయస్సులో గల చాలామంది వాటి బారిన పడుతున్నారు.
జన్యు పరమైన సమస్యలకు కోవిడ్ తోడు కావడంతో ఒక్కసారిగా ఆరోగ్య పరిస్థితులు మారిపోతున్నాయని వైద్యులు అంచనా వేస్తున్నారు. కోవిడ్ వచ్చిన వారు తప్పనిసరిగా ఆస్పత్రులకు వెళ్లి తనిఖీలు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## చిట్టి చిట్కాలతో గట్టి మేలు!



ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమందిని వేధిస్తున్న సమస్య మధుమేహం మరొకటి అధిక బరువు. ఇటీవలి కాలంలో ఇవి చాలా సాధారణ సమస్యలుగా మారిపోయాయి. మారిన జీవన శైలి, ఆహార నియమాలు, జంక్‌ఫుడ్స్, ఇతర అనారోగ్యకరమైన జీవన పద్ధతులు ఈ ముప్పును మరింత పెంచుతున్నాయి. అయితే మన కిచెన్‌లోని అతి సాధారణ మసాలా దినుసులు, మూలికలతో షుగర్‌ను, కొలెస్ట్రాల్‌ను అదుపులోకి తేవచ్చు. ఆ వివరాలేంటి ఒకసారి చూద్దాం.
మధుమేహం దీర్ఘకాలిక వ్యాధులలో ఒకటిగా మారిపోయింది. దీని వలన తీవ్రమైన సమస్యలు రావడంతో పాటు, ఒక్కోసారి శారీరక వైకల్యంతో బాడీపై ప్రభావాన్ని చూపిస్తుంది. ఫలితంగా మనిషి సగటు ఆయుర్దాయం కూడా తగ్గిపోతుంది. అయితే షుగర్ వ్యాధి బారిన పడినంత మాత్రాన బెంబేలెత్తిపోవాల్సిన పనిలేదు. తమ రోజు వారీ ఆహారం, తేలికపాటి వ్యాయామాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలి.
వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడు తూనే, శరీరంలో షుగర్ లెవల్స్‌ను క్రమబద్ధీకరించుకునేందుకు చిట్కాలు పాటిస్తుండాలి. ముఖ్యంగా వంట ఇంట్లో మనకు అందుబాటులో ఉండే సుగంధ ద్రవ్యాలు, ఇతర ఆయుర్వేద విలువలు కలిగిన మూలికలతో షుగర్ వ్యాధికి చెక్ చెప్పవచ్చు. అలాంటి వాటిలో దాల్చిన చెక్క, పసుపు, మెంతులు, జీలకర్ర, సోంపు ప్రధానంగా ఉంటాయి.
డయాబెటిక్ పేషెంట్‌కి రక్తంలో చక్కెర స్థాయి సాధారణ స్థాయిలో ఉండటం చాలా ముఖ్యం. ఇందుకు నిత్యం మనం వాడే వస్తువులు దోహదం చేస్తాయి. ముఖ్యంగా పసుపును సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. వ్యాధులనుంచి తప్పించే సహజసిద్ధమైన యాంటిబయోటిక్‌గా పనిచేసే పసుపును ప్రతీ ఒక్కరు తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. మన బాడీలోకి ప్రవేశించే ఏ రకమైన వైరస్ లేదా బాక్టీరియాతోనైనా మనకు తెలియకుండానే ఇది ఫైట్ చేసుంది. ఇక మధుమేహం విషయంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుంది.
అలాగే కేవలం మాసాలా దినుసుగా మాత్రమే కాదు దాల్చిన చెక్కలో యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. దాల్చిన చెక్క టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని ఒక అధ్యయనంలో తేలింది. దీన్ని మన రెగ్యులర్ డైట్‌లో చేర్చుకోవడంతోపాటు, షుగర్ బాధితులు దాల్చిన చెక్క టీని



తీసుకోవచ్చు. అలాగే దాల్చిన చెక్క నీరు లేదా టీ స్థూలకాయాన్ని తగ్గిస్తుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.
మధుమేహ వ్యాధిగ్రస్తులకు మెంతి గింజలు చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి ఉపయోగం.ఒక టీస్పూన్ మెంతి గింజలను ఒక గ్లాసు నీటిలో నానబెట్టి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు వడకట్టి ఈ నీటిని తాగాలి. లేదా ఆ మెంతులతో పాటు తీసుకున్నా మంచిదే. మనం రోజు పోపు దినుసులా వాడే జీలకర్ర కూడా సుగర్ లెవల్స్‌ను, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తీసుకోవచ్చు. సోంపులో ఉండే అనిథాల్ శరీరంలోని అనేక ఇన్‌ఫ్లమేటరీ ఏజెంట్లను నివారిస్తుంది. సోపు గింజల్లో ఆరోగ్యకరమైన ఎంజైమ్‌లు మధుమేహ బాధితులకు మేలు చేస్తాయి.

# స్టార్ ఆల్‌రౌండర్ సహా ముగ్గురు అవుట్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలిచి చరిత్ర సృష్టించింది. తొలిసారిగా టైటిల్‌ను గెలుచుకుంది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టైటిల్‌ను గెలిచి చిరకాల కలను సాకారం చేసుకుంది. మళ్లీ ఆ జట్టు ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగుపెట్టనున్నది. ఈ సారి ఆర్‌సీబీ జట్టులో పెద్దగా మార్పులు చేసేందుకు ఇష్టపడడం లేదు. అయితే, రాబోయే సీజన్ వేలానికి ముందు ట్రేడ్ విండో ఓపెన్ అయ్యింది. వేలానికి ఫ్రాంచైజీలు తమ జట్లను బలోపేతం చేసుకునేందుకు అనుమతి ఇచ్చే ఓ స్పెషల్ సిస్టమ్. ఎలాంటి వేలం లేకుండానే ఆటగాళ్లు ఓ జట్టు నుంచి మరో జట్టుకు మారే ఛాన్స్ ఉంటుంది. ఈ క్రమంలోనే ఆర్‌సీబీ పలువురు ఆటగాళ్లను విడుదల చేసే అవకాశం ఉంది.ఈ జాబితాలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్ స్టోన్ పేరు వినిపిస్తుంది. ఆర్‌సీబీ ఈ ఆల్‌రౌండర్‌ను విడుదల చేసే ఛాన్స్ ఉంది. ఆర్‌సీబీ అతన్ని రూ.8.75 కోట్లకు కొనుగోలు చేసింది. గత సీజన్‌లో లివింగ్ స్టోన్ కేవలం 112 మాత్రమే చేశాడు. అంచనాలను అందుకోలేకపోయిన అతన్ని విడుదల చేయాలని ఫ్రాంచైజీ యోచిస్తుంది. ఆర్‌సీబీలో ఇప్పటికే టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, రొమిరియో షెప్పర్డ్, జాకబ్ బెథెల్, కృనాల్ పాండ్యాతో మిడిలార్డర్ బలంగా ఉంది. దాంతో లివింగ్‌స్టోన్‌ను తప్పించే ఛాన్స్ ఉంది. అదే సమయంలో ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ కలిసి 39 వికెట్ల పడగొట్టి అద్భుతంగా రాణించారు. యష్ దయాల్, రసిక్ సలామ్‌లను విడుదల చేసే అవకాశం ఉంది. టోర్నీ చివరలో యష్ దయాల్ ఫామ్ తగ్గడంతో పాటు ఆఫ్ ఫీల్డ్ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇక రసిక్ సలామ్‌ను రూ.6కోట్లకు కొనుగోలు చేసినా.. కేవలం రెండు మ్యాచులు మాత్రమే ఆడాడు. ప్రత్యేకంగా తన ప్రభావాన్ని చూపించలేకపోయాడు.లివింగ్‌స్టోన్, దయాల్, రసిక్‌లను విడుదల చేస్తే ఆర్‌సీబీకి రూ.19.75కోట్లు మిగలనుండగా.. ఈ సొమ్మును మినీవేలంలో వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఎవరైనా విదేశీ ఆటగాడు, లేదంటే టీమిండియా రైజింగ్ స్టార్స్‌ను జట్టులోకి తీసుకునేందుకు భావిస్తున్నది. ఇదిలా ఉండగా.. ఆర్‌సీబీ కీలక ఆటగాళ్లను నిలుపుకుంటున్నది. ఇందులో విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ ఓపెనింగ్ జోడీ హిట్ గత సీజన్‌లో అయ్యింది.రజత్ పాటిదార్ కెప్టెన్‌గా జట్టును నటిపించాడు. దేవ్‌దత్ పడిక్కల్ మూడవ స్థానంలో రాణించాడు. జితేశ్ శర్మ, మయాంక్ అగర్వాల్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, జాకబ్ బెథెల్, కృనాల్ పాండ్యా, జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, లుంగీ ఎన్గిడి, నువాన్ తుషార, సూర్యశర్మ, స్వస్తిక్ చికారే, స్వప్నిల్ సింగ్, మనోజ్ భాండాంగే ఉన్నారు. లియామ్ లివింగ్‌స్టోన్, యష్ దయాల్, రసిఖ్ సలామ్, మోహిత్ రాఠి, అభినందన్ సింగ్ సింగ్‌ను రిలీజ్ చేసే అవకాశాలున్నాయి.

# నవజాత శిశువుల కోసం ఆధార్ కార్డ్ ఎలా తీసుకోవాలి?




మన దేశంలో ఆధార్ గుర్తింపు, చిరునామాకు రుజువుగా ఉపయోగించబడుతుంది. నవజాత శిశువుల కోసం బాల్ ఆధార్ అనే ప్రత్యేక వెర్షన్ ఇప్పటికే అందుబాటులో ఉంది. ఇందులో పిల్లల పేరు, ఫొటో, పుట్టిన తేదీ, లింగం ఉంటాయి. తల్లిదండ్రులలో ఒకరి ఆధార్ నంబర్‌తో లింక్ అయి ఉంటుంది. కానీ దీనికి ఆ వయస్సు వారికి బయోమెట్రిక్ డేటా (వేలిముద్రలు లేదా ఐరిస్ స్కాన్లు) అవసరం లేదు.అయితే పాస్‌పోర్ట్ వంటి అనేక ఇతర గుర్తింపు పత్రాలు ఆధార్ కార్డుతో అనుసంధానించాల్సిన అవసరం ఉన్నందున. మీ నవజాత శిశువుకు బాల్ ఆధార్ కార్డు తీసుకోవడం మరింత అవసరం అవుతుంది. ముఖ్యంగా మీరు విదేశీ పర్యటనకు వెళ్లాలని ఆలోచిస్తుంటే. దాని కోసం అవసరమైన అన్ని దశలు, పత్రాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. బాల్ ఆధార్ (5 సంవత్సరాల లోపు పిల్లలకు) కోసం ఆన్‌లైన్‌లో (అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకోవడానికి), ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు"నా ఆధార్" ? "అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి" కు వెళ్లండి.మీ నగరం, మొబైల్ నంబర్‌ను ఎంచుకోండి, పొందండి, ధృవీకరించండి..ఆధార్ సేవా కేంద్రం లేదా నమోదు కేంద్రాన్ని సందర్శించడానికి తేదీ, సమయాన్ని ఎంచుకోండి.ఆ రోజున ఆధార్ లింక్ చేయబడుతున్న తల్లిదండ్రులు బయోమెట్రిక్ ధృవీకరణ (తల్లిదండ్రుల కోసం), ఆధార్ వివరాలను సమర్పించాలి.పిల్లల పత్రాలు, ఫరమ్‌ను సమర్పించండి.ప్రాసెస్ చేసిన తర్వాత, బాల్ ఆధార్ మీ చిరునామాకు మెయిల్ చేయబడుతుంది. మీరు దానిని ద్వారా కూడా నిఖీ చేయవచ్చు లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఆఫ్‌లైన్ విధానంసమీపంలోని ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించండి.కేంద్రంలో ఫారమ్ నింపండి, పిల్లల పత్రాలను ఇవ్వండి, తల్లిదండ్రులు వారి బయోమెట్రిక్, ఆధార్ డేటాను ఇస్తారు.మీరు నమోదు %×ణ%తో కూడిన రసీదు స్లిప్‌ను అందుకుంటారు. తర్వాత స్థితిని తనిఖీ చేయడానికి దానిని ఉండి.బాల్ ఆధార్ దాదాపు 60 నుండి 90 రోజుల్లో డెలివరీ అవుతుంది.ఏ పత్రాలు అవసరం?పిల్లల జనన ధృవీకరణ పత్రం లేదా ఆసుపత్రి డిశ్చార్జ్ స్లిప్తల్లిదండ్రులలో ఒకరి ఆధార్ కార్డుచిరునామా రుజువు (తల్లిదండ్రుల ఆధార్ లేదా స్థానిక అధికారుల నుండి వచ్చిన సర్టిఫికేట్ కావచ్చు)

# జడేజా, శాంసన్ ట్రేడ్‌కు బ్రేకులు వేసిన ఐపీఎల్ రూల్ దిక్కుతోచని స్థితిలో చెన్నై



ఐపీఎల్ 2026 రిటెన్షన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో, మినీ వేలానికి ము ందు తమ స్క్వాడ్‌లలో మార్పులు చేయడానికి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్ చర్చల్లో ఉన్నాయి. నవంబర్ 15 రిటెన్షన్‌లకు చివరి రోజు కావడంతో, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (ట్రేడ్ నియమాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. ఈ వ్యవస్థ జట్లను ఫ్రాంచైజీల మధ్య ఆట గాళ్లను ట్రేడ్ చేయడానికి అనుమతిస్తుంది. అయితే నిష్పాక్షికత, ఆటగాడి సమ్మతి, ఆర్థిక పారదర్శకతను ఇది నిర్ధారిస్తుంది. ఫ్రాంచైజీలు తాము ఆసక్తి ఉన్న ఆటగాళ్లపై వివిధ ఫ్రాంచైజీలతో చర్చలలో పాల్గొనడానికి స్వేచ్ఛగా ఉన్నప్పటికీ, ఆటగాడి సమ్మతి తప్పనిసరి. ఉదాహరణకు, ఒక ట్రేడ్ డీల్‌లో సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడానికి వీలవు తుంటే, రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్‌లో చేరడానికి ఇష్టపడకపోతే, అతన్ని బలవంతం చేయలేరు. 2026 ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్, ఇందులో పాలుపంచుకునే అన్ని పార్టీలకు సమానంగా ఉంటుంది.ట్రేడ్ నియమాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.వేలం తర్వాత ట్రేడ్‌లు అనుమతించబడవు: ఐపీఎల్ 2026 వేలంలో కొనుగోలు చేసిన ఆటగాళ్లను వెంటనే ఆ తర్వాత ట్రేడ్ చేయలేరు.ఒకే ఓవర్లో 6 సిక్స్‌లు.. 11 బంతుల్లో హాఫ్ సెంచరీతో ప్రపంచరికార్డ్‌విదేశీ ఆటగాళ్లకు : విదేశీ ఆటగాళ్లకు ఏదైనా ట్రేడ్‌కు ముందు వారి స్వదేశీ బోర్డుల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ అవసరం.ఫిట్‌నెస్, ఫీజు సమ్మతి: ఆటగాళ్లు వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. ట్రేడ్ ఆమోదించడానికి ముందు రెండు ఫ్రాంచైజీలు అన్ని లీగ్ ఫీజులను పరిష్కరించాలి.అధికారిక ట్రేడింగ్ విండోలో జట్లు అపరిమిత ట్రేడ్‌లను చేయవచ్చు.పర్యవేక్షణ: బోర్డు ఖరారైన అన్ని ట్రేడ్‌లను నిర్ధారిస్తుంది, ప్రకటిస్తుంది, పారదర్శకతను నిర్వహిస్తుంది.ఒక సీజన్‌కు ఒక ట్రేడ్: ఒక ఆటగాడిని ఒక నిర్దిష్ట సీజన్‌లో ఒక్కసారి మాత్రమే ట్రేడ్ చేయవచ్చు.ట్రేడ్ విండో కాలపరిమితి: ట్రేడ్ విండో ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే తెరుచుకుంటుంది. వేలానికి ఒక వారం ముందు వరకు కొనసాగుతుంది. ఆటగాడు అధికారిక సమ్మతి పత్రంపై సంతకం చేయకుండా ట్రేడ్ జరగదు.అమ్ముతున్న, కొనుగోలు చేస్తున్న ఫ్రాంచైజీలు ట్రేడ్‌కు, దాని నిబంధనలకు పరస్పరం అంగీకరించాలి.ప్రతి ట్రేడ్‌కు అది చెల్లుబాటు కావడానికి ముందు అధికారిక ఆమోదం అవసరం.కొనుగోలు చేసే ఫ్రాంచైజీ మొదట మరొక జట్టు నుంచి ఆటగాడి కోసం కి 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' () పంపుతుంది. ఆ తర్వాత ఆటగాడి ప్రస్తుత ఫ్రాంచైజీకి తెలియజేస్తుంది. దానికి స్పందించడానికి 48 గంటల సమయం ఉంటుంది. అంగీకరించినట్లయితే, ఆటగాడికి సమ్మతి పత్రం పంపబడుతుంది. ఒకసారి సంతకం చేసి, కి సమర్పించిన తర్వాత, ట్రేడ్ చర్చలు అధికారికంగా ప్రారంభమవుతాయి. కొత్త జట్టు అధిక జీతం ఆఫర్ చేస్తే, అదనపు మొత్తం ఆటగాడు, అమ్ముతున్న ఫ్రాంచైజీ మధ్య విభజించబడుతుంది.జీతం కోత ఉంటే, ఆటగాడు రాతపూర్వకంగా అంగీకరించాలి. ఆమోదం అవసరం.మొత్తం లీగ్ ఫీజును సమయానికి చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న ఏవైనా మొత్తాలు ట్రేడ్‌ను నిరోధించవచ్చు.నిబంధనల ఉల్లంఘనలు, ఆసక్తి వైరుధ్యాలు లేదా అక్రమాలను కనుగొంటే ట్రేడ్‌లను రద్దు చేయవచ్చు లేదా తిరస్కరించవచ్చు.వేలం సమతుల్యతను కొనసాగించడానికి ప్రతి ట్రేడ్ తర్వాత ఫ్రాంచైజీ పర్స్ విలువ దానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడుతుంది

# జస్ట్ రోజుకి 2 గంటలు కష్టపడండి



చాలా మందికి డబ్బు ఎక్కువ సంపాదించేందుకు బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంటుంది. కానీ, పెట్టుబడి లేకనో, లేక వేరే కారణాలతో ఆగిపోతుంటారు. పురుషులు ఉద్యోగం చేస్తున్నా.. ఇంట్లోనే ఉండే మహిళలు ఓ చిన్న బిజినెస్ చేయాలని అనుకుంటూ ఉంటారు. వారు చేసే బిజినెస్‌కి పెద్దగా పెట్టుబడి కూడా అవసరం లేదు. పైగా ఇంట్లోనో, ఇంటి దగ్గరల్లోనే ఉంటూ చిన్న వ్యాపారం మొదలుపెట్టి మంచి ఆదాయం పొందవచ్చు. అలాంటి ఓ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..ఈ బిజినెస్ ఐడియా మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పైగా రోజంతా పని చేయాల్సిన అసవరం లేదు.. జస్ట్ రోజుకి ఓ రెండు గంటలు పని చేస్తే చాలు.. వేలల్లో సంపాదించుకోవచ్చు. ఇంతకీ బిజినెస్ ఏంటంటే.. సాయంకాలం వేళ జొన్న రొట్టెలు, చపాతీలను మహిళలు విక్రయించినట్లయితే పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. ఈ మధ్యకాలంలో డాక్టర్లు సాయంకాలం పూట అన్నం బదులుగా చపాతీలు, జొన్న రొట్టెలు తినమని సలహా అందిస్తున్నారు. అలాగే మల్టీ గ్రెయిన్ పిండితో చేసిన చపాతీలను కూడా తినమని సలహా ఇస్తున్నారు. వీటిలో ఎక్కువగా పీచు పదార్థం ఉన్న నేపథ్యంలో డయాబెటిస్ ఉన్న వారికి ఇవి ఎంతో బాగా గ్లూకోస్ కంట్రోల్ చేస్తాయని చెబుతున్నారు.ఇప్పుడు ఈ అంశాన్నే మీరు బిజినెస్ అవకాశంగా మలుచుకోవచ్చు. ముఖ్యంగా మహిళలు సాయంకాలం వేళ ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసుకొని, జొన్న రొట్టెలు చపాతీలను స్టవ్ మీద అప్పటికప్పుడు కాల్చి విక్రయించినట్లయితే చక్కటి ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం మార్కెట్లో చపాతీలు జొన్న రొట్టెలో ధర రూ. 10 %-% 20 గా ఉంది. రోజుకు కనీసం వంద నుంచి 300 చపాతీలు, జొన్నరొట్టెలు విక్రయించినట్లయితే మీకు చక్కటి ఆదాయం లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా మహిళలు తమ ఖాళీ సమయాన్ని వినియోగించుకొని ఈ బిజినెస్ చేయవచ్చు. ఇంటి ముందే ఈ బిజినెస్ స్టార్ట్ చేయవచ్చు. అయితే కాస్త జనం తిరిగే ప్రాంతం అయితే సేల్స్ ఎక్కువగా ఉంటాయి. రొట్టెలకు తోడుగా కర్రీలు కూడా విక్రయించగలిగితే.. ఇక ఈ బిజినెస్‌కు తిరుగుండదు.

# సూసైడ్ బాంబు దాడి శ్రీలంక జట్టుకు భద్రత పెంపు




రావల్పిండి: పాకిస్థాన్ పర్యటనలో ఉన్న శ్రీలంక జటుకు భద్రతను పెంచేశారు. మంగళవారం ఇస్లామాబాద్‌లోని సెషన్స్ కోర్టు వద్ద పేలుడు ఘటన జరిగిన నేపథ్యంలో అతిధి జట్టుకు భద్రతను పెంచారు. పీసీబీ ఛైర్మన్‌తో పాటు పాక్ హోంశాఖ మంత్రిగా ఉన్న మోషిన్ నఖ్వీ దీనిపై స్పందించారు. శ్రీలంక క్రికెట్‌కు చెందిన అధికారులతో చర్చించామని, ఆ జట్టుకు భద్రతను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇస్లామాబాద్‌లోని జీ-11 ఏరియాలో ఉన్న జిల్లా, సెషన్స్ కోర్టు బిల్డింగ్ ఆవరణలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మృతిచెందగా, మరో 36 మంది గాయపడ్డారు. అయితే ఆ పేలుడు ఘటనకు ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న తాలిబన్ ప్రభుత్వానిదే బాధ్యత అని పాకిస్థాన్ ఆరోపిస్తున్నది. పాక్, ఆఫ్ఘన్ మధ్య కొన్నాళ్లుగా ఉద్రిక్తతలు ఉన్నాయి. బోర్డర్ సమీపంలో రెండు దేశాలు దాడులకు పాల్పడుతున్నాయి. దోహాలో జరిగిన శాంతి చర్చలు విఫలం కావడంతో ఆ ఉద్రిక్తత మరింత ఆందోళనకరంగా మారింది.శ్రీలంకతో జరిగిన ఫస్ట్ వన్డేలో పాకిస్థాన్ జట్టు ఆరు పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 299 రన్స్ చేసింది. అయితే చేజింగ్‌లో లంక జట్టు తీవ్ర పోరాటం చేసింది. నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 293 రన్స్ మాత్రమే చేసింది. పాక్ బౌలర్ హరీస్ రౌఫ్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. శ్రీలంక, పాక్ మధ్య 3 వన్డేలు జరగనున్నాయి. ఆ తర్వాత జింబాబ్వేతో జరిగే ట్రై సిరీస్‌లో ఆ జట్టు పాల్గొంటుంది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చెయ్యాలంటే





డబ్బు బాగా సంపాదించాలని అందరికీ ఉంటుంది. అందుకే వివిధ మార్గాల ద్వారా పెట్టుబడులు పెడుతుంటారు. ఇప్పుడు పెట్టుబడులు పెట్టాలని అనుకునేవారు ఎక్కువగా పరుగులు తీస్తోంది. ఈఎల్ఎస్ఎస్ ఫండ్లలో తప్ప ఇతర ఫండ్లలో లాక్ ఇన్ పీరియడ్ అంటూ ఏమీ ఉండదు. కాబట్టి మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసేముందు చేసే ముందు ఈ విష యాలు గుర్తు పెట్టుకోండి.అన్ని మ్యూచువల్ ఫండ్లూ అందరికీ సరిపోవు. కాబట్టి ఎవరి అవసరాన్ని బట్టి వారు ఫండ్లు ఎంచుకోవాలి. రాబడి మాత్రమే ఆశించి కొన్ని పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం మంచిది కాదు. తెలియకుండా ఇన్వెస్ట్ చేయడం వల్ల పెట్టుబడిపై నష్టం కూడా రావచ్చు. అన్ని మ్యూచువల్ ఫండ్లూ అందరికీ సరిపోవు. కాబట్టి ఎవరి అవసరాన్ని బట్టి వారు ఫండ్లు ఎంచుకోవాలి. రాబడి మాత్రమే ఆశించి కొన్ని పథకా ల్లో ఇన్వెస్ట్ చేయడం మంచిది కాదు. తెలియకుండా ఇన్వెస్ట్ చేయడం వల్ల పెట్టుబడిపై నష్టం కూడా రావచ్చు.ముందుగా, మీ ఆర్థిక లక్ష్యాలను రాసుకోండి. లక్ష్యానికి ఎంత సమయం ఉంటే అంత తక్కువ మదుపు చేయాల్సిన అవసరం ఉంటుంది. 15 ఏళ్ల తర్వాత ఉన్న లక్ష్యాల విషయ ంలో కాస్త రిస్క్ తీసుకున్నా పరవాలేదు.ముందుగా, మీ ఆర్థిక లక్ష్యాలను రాసుకోండి. లక్ష్యానికి ఎంత సమయం ఉంటే అంత తక్కువ మదుపు చేయాల్సిన అవసరం ఉంటుంది. 15 ఏళ్ల తర్వాత ఉన్న లక్ష్యాల విషయంలో కాస్త రిస్క్ తీసుకున్నా పరవాలేదు.పిల్లల చదువులు లాంటి లక్ష్యాల విషయంలో నష్టాలు రాకుండా చూసుకోవడమే మంచిది. ఇలాంటప్పుడు కాస్త తక్కువ రిస్క్ ఉన్న పథకాల్లో అంటే బ్యాలన్స్‌డ్ ఫండ్లు లాంటి వాటిల్లో మదుపు చేయవచ్చు. అలాగే లక్ష్యం 2-3 సంవత్సరాలు ఉండగానే ఈక్విటీ ఫండ్స్ నుంచి 70-80 శాతం వరకు మొత్తాన్ని వెనక్కి తీసుకోవాలి. ఈ మొత్తాన్ని లిక్విడ్ ఫండ్స్‌కు బదిలీ చేయొచ్చు లేదా బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసుకోవచ్చు.పిల్లల చదువులు లాంటి లక్ష్యాల విషయంలో నష్టాలు రాకుండా చూసుకోవడమే మంచిది. ఇలాంటప్పుడు కాస్త తక్కువ రిస్క్ ఉన్న పథకాల్లో అంటే బ్యాలన్స్‌డ్ ఫండ్లు లాంటి వాటిల్లో మదుపు చేయవచ్చు. అలాగే లక్ష్యం 2-3 సంవత్సరాలు ఉండగానే ఈక్విటీ ఫండ్స్ నుంచి 70-80 శాతం వరకు మొత్తాన్ని వెనక్కి తీసుకోవాలి. ఈ మొత్తాన్ని లిక్విడ్ ఫండ్స్‌కు బదిలీ చేయొచ్చు లేదా బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసుకోవచ్చు.మీ నెలవారీ ఖర్చుల్లో కనీసం 4 నుంచి 6 నెలలకు సరిపడా నిధిని ఒక లిక్విడ్ ఫండ్లలో మదుపు చేయండి. ఇది అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వాడండి. ఈ ఫండ్లలో బ్యాంకు పొదుపు ఖాతా కంటే 2-3 శాతం ఎక్కువ రాబడి వస్తుంది.మీ నెలవారీ ఖర్చుల్లో కనీసం 4 నుంచి 6 నెలలకు సరిపడా నిధిని ఒక లిక్విడ్ ఫండ్లలో మదుపు చేయండి. ఇది అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వాడండి. ఈ ఫండ్లలో బ్యాంకు పొదుపు ఖాతా కంటే 2-3 శాతం ఎక్కువ రాబడి వస్తుంది.మీరు ఇప్పుడిప్పుడే పెట్టుబడులు ప్రారంభించినట్లైతే ముందుగా ఒక ఇండెక్స్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం మంచిది. ఇందులో రిస్క్ కాస్త తక్కువగా ఉంటుంది. మంచి రాబడి పొందొచ్చు. మ్యూచువల్ ఫండ్ పథకాల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులు ఉంటాయి. బ్రోకింగ్ కంపెనీలు, పంపిణీదారుల ద్వారా ఆఫ్‌లైన్ పద్ధతి లో పెట్టుబడి చేయవచ్చు. దీన్ని రెగ్యులర్ ప్లాన్ అంటారు.మీరు ఇప్పుడిప్పుడే పెట్టుబడులు ప్రారంభించినట్లైతే ముం దుగా ఒక ఇండెక్స్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం మంచిది. ఇందులో రిస్క్ కాస్త తక్కువగా ఉంటుంది. మంచి రాబడి పొందొచ్చు. మ్యూచువల్ ఫండ్ పథకాల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులు ఉంటాయి. బ్రోకింగ్ కంపెనీలు, పంపిణీదారుల ద్వారా ఆఫ్‌లైన్ పద్ధతి లో పెట్టుబడి చేయవచ్చు. దీన్ని రెగ్యులర్ ప్లాన్ అంటారు.

# రెండో పెళ్లి చేసుకున్న మేటి లెగ్ స్పిన్నం



కాబూల్: ఆఫ్ఘనిస్తాన్ స్టార్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్‌రెండో పెళ్లి చేసుకున్నాడు. ఇన్నాళ్లూ వస్తున్న రూమర్స్‌కు అతను చెక్ పెట్టేశాడు. ఓ మహిళతో ఉన్న ఫోటోలు, వీడియోలు ఇటీవల ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో రషీద్ రెండో పెళ్లి చేసుకున్నాడని ఊహాగానాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఆ మేటి స్పిన్నర్ తన లైఫ్ పార్ట్నర్ గురించి క్లారిటీ ఇచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో తన రిలేషన్ స్టేటస్ గురించి ఓ పోస్టు పెట్టాడు. తనతో పాటు ఫోటోలో ఉన్న ఆ ఆడపడచు తన అర్ధాంగి అని చెప్పేశాడు. దీంతో అతను రెండో పెళ్లి చేసుకున్న అంశం కన్ఫర్మ్ అయ్యింది .వాస్తవానికి ఆఫ్ఘన్ బౌలర్ రషీద్ 2024 అక్టోబర్‌లో మొదటి పెళ్లి చేసుకున్నాడు. కాబూల్‌లో ఆ వేడుక జరిగింది. రషీద్‌తో పాటు ఇద్దరు సోదరులు ఆమిర్ ఖలీల్, జకీవుల్లాలు కూడా ఒకే రోజు పెళ్లి చేసుకున్నారు. తన రెండో పెళ్లి గురించి ఇన్‌స్టాలో చెబుతూ.. 2025 ఆగస్టు 2వ తేదీన రెండో పెళ్లి జరిగినట్లు చెప్పారు. ప్రేమ, శాంతి, భాగస్వామ్యాన్ని ఆశించే వ్యక్తిని తాను పెళ్లి చేసుకున్నట్లు రషీద్ పేర్కొన్నాడు. ఇటీవల జరిగిన ఓ ఛారిటీ ఈవెంట్‌కు ఆమెను తీసుకెళ్లాని, అప్పటి నుంచి రూమర్స్ వినిపిస్తున్నాయని, సూటిగా నిజం చెబుతున్నానని, ఆమె నా భార్య అని, కలిసి జీవిస్తున్నామని, కరుణ.. దయ, అవగాహన ప్రదర్శించిన వారికి రషీద్ థ్యాంక్స్ తెలిపారు.నెదర్లాండ్స్‌లో జరిగిన రషీద్ ఖాన్ ఛారిటీ ఫౌండేషన్

# మళ్లీ మహిళలకు షాకిస్తున్న బంగారం ధరలు




బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ షాకిస్తున్నాయి. క్రమంగా పెరుగుతూ వస్తోంది. గతంలో లక్షా 30 వేల వరకు వెళ్లిన తులం బంగారం ధర.. లక్షా 20 వేల దిగువన చేరుకుంది. కానీ మెల్లమెల్లగా మళ్లీ పెరుగుదల నమోదవుతోంది. మూడు రోజుల్లోనే కనీసం 2 వేల రూపాయల వరకు పెరిగింది. ప్రస్తుతం నవంబర్ 12వ తేదీన దేశంలో తులం బంగారం ధర రూ.1,25,850 వద్ద కొనసాగుతోంది.గ్రూప్ ఫెడ్‌వాచ్ నివేదిక ప్రకారం.. మార్కెట్లు ప్రస్తుతం డిసెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం దాదాపు 67 శాతం ఉందని, జనవరి నాటికి అవకాశాలు దాదాపు 80 శాతం వరకు పెరుగుతాయని అంచనా. వడ్డీ రేట్లు తగ్గించడం వల్ల బంగారం నిల్వ చేసుకునే అవకాశ ఖర్చు తగ్గుతుందని, ఇది పెంచే కీలక అంశం అని అది తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం అమెరికా షట్‌డౌన్‌ను ముగించడానికి ద్వైపాక్షిక ఒప్పందానికి మద్దతు ప్రకటించారు, దీని వలన బంగారం ధరలు తగ్గుముఖం పడతాయని, డాలర్ బలపడుతుందని కొందరు అంటున్నారు.

# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

## ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్



నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.



# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు

భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం



ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.


# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!




# న్యాయపరమైన చిక్కుల్లో దుల్కర్ సల్మాన్ 'కాంత' చిత్రం





ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా, టాలీవుడ్ స్టార్ రానా దగ్గుబాటి సహ నిర్మాతగా వ్యవహరించిన 'కాంత' చిత్రం విడుదలకు ముందే న్యాయపరమైన వివాదంలో చిక్కుకుంది. తమిళ చిత్ర పరిశ్రమ తొలి సూపర్‌స్టార్‌గా ఖ్యాతి పొందిన ఎం.కె. త్యాగరాజ భాగవతార్ జీవితం ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. అయితే, ఈ చిత్రంలో తమ తాతగారిని అవమానకరంగా, వాస్తవాలకు విరుద్ధంగా చూపించారని ఆరోపిస్తూ ఆయన మనవడు త్యాగరాజన్ (64) చెన్నై సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, దుల్కర్ సల్మాన్, చిత్ర నిర్మాణ సంస్థలకు నోటీసులు జారీ చేసింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన 'కాంత' చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించారు. రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తమిళనాడు ప్రభుత్వ రిటైర్డ్ జాయింట్ సెక్రటరీ అయిన పిటిషనర్ త్యాగరాజన్ తన పిటిషన్‌లో పలు కీలక అంశాలను లేవనెత్తారు. ప్రముఖుల జీవిత కథలను సినిమాగా తీయాలంటే వారి చట్టపరమైన వారసుల నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సినిమాలో పాత్రల పేర్లు మార్చినప్పటికీ, ప్రజలు సులభంగా ఇది ఎవరి కథో గుర్తుపట్టగలరని ఆయన పేర్కొన్నారు.సినిమాలో తన తాత ఎం.కె. త్యాగరాజ భాగవతార్ అనైతిక జీవితం గడిపినట్లు, కంటి చూపు కోల్పోయి, చివరి రోజుల్లో అప్పుల ఊబిలో కూరుకుపోయి మరణించినట్లు చిత్రీకరించారని త్యాగరాజన్ ఆరోపించారు. "మా తాతకు ఎలాంటి చెడు అలవాట్లు లేవు. ఆయనకు సొంత బంగ్లా, ఖరీదైన కార్లు ఉండేవి. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా చూపించడం సరికాదు" అని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన చెన్నై సివిల్ కోర్టు, నవంబర్ 18లోగా దీనిపై వివరణ ఇవ్వాలని దుల్కర్ సల్మాన్, రానాకు చెందిన నిర్మాణ సంస్థతో పాటు ఇతర ప్రతివాదులను ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ వ్యవహారం... సిట్ విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్



ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యారు. సీఐడీ కార్యాలయంలో అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో నటుడు విజయ్ దేవరకొండను నిన్న విచారించారు. ఈ కేసులో ప్రకాశ్ రాజ్ జులై 30న ఈడీ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు కొందరు సినీ తారలు, సెలబ్రిటీలు ప్రచారం చేశారు. ఈ యాప్‌లకు బానిసలైన కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఈ మేరకు వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com